## అధ్యాయము 7

# వివాహ సంబంధమైన ఆజ్ఞ

1 కొరింథీయులకు మొదటి ఆరు అధ్యాయములలో, సంఘములో కలతపెట్టు విషయములను పౌలు సంబోధించినాడు. అవి మొదట ఎరిగియున్న వారినుండి అతడు తెలిసికొనినవి. ఆరవ అధ్యాయము ముగింపునకు వస్తుండగా పౌలు ద్వారా చర్చించబడిన విషయములలో చూడదగినది, ప్రజలు భౌతిక కోర్కెలను తృప్తిపరచుకొనుట. ఆరవ అధ్యాయము చివరిలో పౌలు సంబోధించిన విషయములలో చూడతగినది, వారి భౌతిక కోర్కెలు తీర్చబడినప్పుడు ప్రజలు మంచిగా ఉండుట. 60, 70 దశకములలో హిప్పీ తరమువారు రాకముందు చాలా కాలము క్రితము "అది మంచిది అనిపిస్తే, చేయుము," అనునది ఆ ప్రాంతములలో వినబడిన నినాదము. గ్రీకు మరియు రోమా ప్రాముఖ్యమైన తత్వశాస్త్ర పాఠశాలలు శతాబ్దాల తరబడి మంచి జీవితమునకు మూలము ఆకలులు (కోరికలు) తృప్తిపరచబడుట అని ఆశావాదుల దృక్పథమునుండి వాదిస్తూ ఉన్నాయి. జీవితమునకు దైవిక నడిపింపు లేకపోయినట్లయితే, గొప్ప ముగింపులు ఉండవు కాని, ఆకలులే మిగిలి ఉంటాయి. కొరింథులో కొందరు క్రైస్తవ రంగస్థలమునకు ఈ తత్వసంబంధమైన ఆలోచనను కొద్దిగా అనుకూలముగా మలచుకొన్నట్లు కనబడుతుంది. వారు "ఆహారము కడుపుకొరకు మరియు కడుపు ఆహారముకొరకు" అను నినాదమును వల్లిస్తున్నారు (6:13), అయితే నినాదము కేవలము ఆకలికి సంబంధించినది కాదు. ఆహారముకొరకైన ఆకలిని తృప్తిపరచుటకు అది మంచిదని మరియు ఏ విధముగా సాధ్యమైతే ఆ విధముగా లైంగికవాంచను తృప్తిపరచుకొనుట న్యాయమని ఆ నినాదము చెబుతుంది.

క్రైస్తవులు భౌతిక కోరికలను అణచవలసి యున్నదని వాదించిన వారిలో, కొరింథులో ప్రక్కప్రక్కన ఉండి ఇష్టానుసారముగా నడచు సన్యాసుల పాఠశాలలు మరికొన్ని ఉన్నాయి. ఈ సన్యాస జీవిత తత్వవేదము కూడ గ్రీకు-రోమా సంస్కృతిలో చరిత్రకలిగి యున్నది. సన్యాసజీవితము తమ స్వంత ప్రయోజనముల కొరకే గాని, అయితే ఇతరుల ప్రయోజనము కొరకు కాదు. ఉదాహరణకు ఉపవాసము, ఉపవాసము చేసేవ్యక్తికి ఆత్మీయముగా లేక భౌతికముగా అది ఏ ప్రయోజనము చేకూర్చినప్పటికి, అది వైరాగ్యము అవుతుంది; సాధారణముగా, దానిని పస్తున్న ఒక వ్యక్తికి ఆహారమునిచ్చు ఉద్దేశముతో చేయరు. అదేవిధముగా, కొరింథులో కొందరు విశ్వాసికి ప్రయోజనకరమని; కోరికను, ముఖ్యముగా లైంగిక వాంఛను చంపుకొను దృక్పథమును అలవరచుకొనుట స్పష్టముగా కనిపిస్తుంది. శతాబ్దాల తరబడి కొన్ని మతగుంపులు లైంగిక సంపర్కము చెడు అని నిర్ణయించినారు.

ప్రాముఖ్యమైన నైతిక విషయములకు సంబంధిచిన ప్రశ్నలు రేగినప్పుడు, పౌలు రాజీపడలేదు. ఉదాహరణకు, దొంగతనము లేక దేవదూషణ ఎల్లప్పుడు తప్పే; అయితే అపొస్తలుడు, ప్రవర్తనలు, సందర్భములో చూడబడవలెనని స్పష్టముగా చెప్పినాడు. తిండి పోతుతనము మరియు వేశ్యతో కలియుట పాపమైనప్పటికి, మితముగా తినటము అవసరము మరియు వివాహబంధములో సంపర్కమును కోరుకొనుటను దేవుడు దీవిస్తాడు. 6వ అధ్యాయములోని పౌలు సంబంధములు, 7వ అధ్యాయములో పౌలు వివాహమునుగూర్చి చర్చించుటకు సహజముగా ప్రవహించినవి. ఏవిధమైన సంతోషముల కైనను శరీరమును లోబరచుకొనుట సహజముగా తప్పని అనుకొను వారిపై అపొస్తలుడు దృష్టిపెట్టు సమయమది. సంక్షేపముగా, అతడిలా స్పందించినాడు: భార్యలు, భర్తల మధ్య సంభోగపు కోరికను తెలుపుట దేవునిద్వారా అనుమతించబడినది. అది చెడు కాదు.

## యిష్టప్రకారము కోరికలను తీర్చుకొనుట లేక వైరాగ్యము (7:1-7)

కొన్ని సంవత్సరములకు ముందు పౌలు కొరింథును విడిచిపెట్టిన తరువాత, ఆయన 1 కొరింథీ పత్రిక వ్రాయుటకు ముందు, ఏదో కొంతమంది గందరగోళమునకు గురిచేసే స్థానిక ప్రవక్తలు తప్ప వారికి అవసరమైన నడిపింపు లేకపోయినది (14:22-25 చూడండి). వివిధ దృక్పథముల నుండి సలహాదారుల మధ్య అంతర్గత పోరాటములు జరుగుచున్నవి; మరియు అనుమానము లేకుండ సంఘములోని వివాదములకు ప్రసిద్ధ తత్వవేత్తలు సహాయపడుచున్నారు.

వివాదము రేగియుండగా, పౌలు ఎఫెసులో వారికి దగ్గరగా ఉన్నట్లు క్రైస్తవులు తెలిసికొనినారు. వాస్తవముగా పౌలు వారికి ఒక పత్రిక వ్రాయుటద్వారా వారితో అనుబంధములో ఉన్నట్లు ఆలోచన ఉన్నది (5:9). క్రైస్తవులు నడిపంపును వెదకుతు తిరిగి అతనికి వ్రాసియున్నారు. పౌలుకు ఆ పత్రిక ఎవరిద్వారా పంపించబడినదో కచ్చితముగా తెలియదు. దానిని తీసికొనివచ్చిన ముగ్గురు సందేశకుల ద్వారా లేక సభ ద్వారా అది వ్రాయబడి యుండవచ్చును. 1 కొరింథీ పత్రికలో పౌలు చూపించిన స్పందనుబట్టి పత్రికలో ఉన్న ప్రాథమిక విషయమును నిర్ణయించవచ్చును.

**1మీరు వ్రాసినవాటి విషయము:–స్త్రీని ముట్టకుండుట పురుషునికి మేలు. 2అయినను జారత్వములు జరుగుచున్నందున ప్రతివానికి సొంతభార్య యుండవలెను, ప్రతి స్త్రీకి సొంతభర్త యుండవలెను. 3భర్త భార్యకును ఆలాగుననే భార్య భర్తకును వారి వారి ధర్మములు నడుపవలెను. 4భర్తకేగాని భార్యకు తన దేహముపైని అధికారము లేదు; ఆలాగున భార్యకేగాని భర్తకు తన దేహముపైని అధికారము లేదు. 5ప్రార్థన చేయుటకు మీకు సావకాశము కలుగునట్లు కొంతకాలమువరకు ఉభయుల సమ్మతి చొప్పుననే తప్ప, ఒకరినొకరు ఎడబాయకుడి; మీరు మనస్సు నిలుపలేక పోయినప్పుడు సాతాను మిమ్మును శోధింపకుండు నట్లు తిరిగి కలుసుకొనుడి. 6-7ఇది నా హితోపదేశమేగాని ఆజ్ఞ కాదు; మనుష్యులందరు నావలె ఉండగోరుచున్నాను. అయినను ఒకడొక విధమునను మరియొకడు మరియొక విధమునను ప్రతి మనుష్యుడు తనకున్న కృపావరమును**

**దేవునివలన పొందియున్నాడు.**

**వచనములు 1, 2. వాటి విషయము** అను మాటను పౌలు వాడినాడు, అది తన పత్రిక వ్రాస్తు ఉండగా సంఘములోని ఇతర ప్రశ్నలను గుర్తించుటయైయున్నది (7:25; 8:1; 12:1; 16:1). ఇక్కడది వివాహమును గూర్చిన అతని చర్చను పరిచయము చేస్తుంది. కొరింథులో కొందరు పరిశుద్ధతను గూర్చిన అతని బోధలను దాటి వెళ్ళినారు మరియు అన్ని పరిస్థితులలోను లైంగిక సంబంధములను మానివేయుట క్రైస్తవులకు మంచిదనుకొనినారు.

6:12, 13లో వాడిన అదే పద్ధతిననుసరించి, NRSV తర్జుమాదారులు ఆ మాటలను కొటేషన్గుర్తులలో ఉంచినారు, "స్త్రీని ముట్టకుండుట పురుషునికి మేలు." తర్జుమా పనిలో కొంత స్థాయిలో వ్యాఖ్యానించవలసిన అవసరము ఉంటుంది, వారి తీర్పులో పౌలు ఉదహరించిన ఈ వాక్యము కొందరు కొరింథీ విశ్వాసులు ఉపయోగించిన నినాదము. వివాదమునకు ఒక ప్రక్కనున్నవారు, "అన్నిటియందు నాకు స్వాతంత్ర్యము కలదు" (6:12) మరియు "భోజన పదార్థములు కడుపునకును కడుపు భోజన పదార్థములకు నియమింపబడియున్నవి" (6:13) అను నినాదములతో ఆలులన్నిటిని యిష్టమైనట్టు పోనిచ్చుటను న్యాయబద్ధముచేయ వెదకుచున్నారు. ఇతరులు **స్త్రీని ముట్టకుండుట పురుషునికి మేలు**[1] అను వారి సొంత నినాదముతో స్పందించినారు. మొదటి రెండు నినాదములు లైంగిక సంబంధములను బలపరచినవి; మూడవది సన్యాసి జీవితమునకు సంబంధించినది. NRSV తర్జుమాదారులు కొటేషన్ గుర్తులలో ఈ మాటలను ఉంచుట సరైనదని సందర్భము సూచిస్తుంది.

"స్త్రీని ముట్టకుండుట" అను మాట లైంగిక సంబంధములను సూచించుటకు అపొస్తలుడు వాడిన అర్థాలంకారపు మాట. సంఘములో, కోరికలను తీర్చుకొనుటకు విరుద్ధముగా సుఖముకోరని సన్యాసి జీవితమును పాటించుటకు సంబంధించిన తర్కము స్పష్టముగా తీవ్రమైనది, కనుక ఈ సమస్యను తీర్చమని క్రైస్తవులు పౌలును అడిగినారు. ఎవరు సరైనవారు? కోరికలను తీర్చుకొనువారిని గూర్చి ఇంతకుమందే సంబోధించియుండగా, అపొస్తలుడు తన శ్రద్ధను వైరాగ్య ప్రజలవైపు త్రిప్పినాడు. అతడింతకు ముందు చేసినట్లుగా (6:12, 13), పౌలు నినాదమును ఉదహరించి అది తెలిపిన సత్యము యొక్క పరిమాణమును గుర్తించినాడు, అయితే అది సత్యమంతటిని తెలియజేయలేదని స్థిరముగా చెప్పుటద్వారా దానిని సరిదిద్దినాడు.

సంఘములోని వాగ్వాదము నినాదములకు తగ్గించబడినది, అయితే సారాంశమునకు సంబంధించిన ప్రశ్న వారి ముందున్నది: "వివాహము మెచ్చుకొనతగినదా లేక క్రైస్తవులు వివాహము లేకుండ ఉండవలెనా?" ఈ ప్రశ్న మరి విస్తృతముగా చెప్పబడియుండవచ్చును: "లైంగిక వాంఛను తృప్తిపరచుకొనుట కంటె మానుకొనుట ఎల్లప్పుడు మేలైనదా?" పౌలు ఈ అంశమును సంబోధించి తేలికగా ప్రస్తావించినాడు, అయితే చివరిలో వివాహబంధములో లైంగికవాంఛను తీర్చుకొనుట మంచిదని స్థిరముగా చెప్పినాడు. అన్ని పరిస్థితులలో లైంగికవాంఛను తీర్చుకొనకుండ ఉండుట నీతి కాదనిచెప్పి అలా చెప్పువారికి సహకరించలేదు. దానికి బదులు అతడిలా

వ్రాసినాడు, **ప్రతివానికి సొంతభార్య యుండవలెను, ప్రతి స్త్రీకి సొంతభర్త యుండవలెను** (7:2).

ఈ వాక్యభాగపు గుణము ఏమైనప్పటికి, "స్త్రీని ముట్టకుండుట పురుషునికి మేలు" (7:1), పౌలు విషయమును స్పష్టము చేసినాడు: భౌతిక కోరిక బలమైనందున దుర్నీతి సంభవిస్తుంది. వేశ్యయొద్దకు పోవుట మరియు ఒక్క భార్యకే బద్ధుడైయుండుట మధ్య ఎన్నుకొనవలసి వస్తే; వివాహము చేసికొనుట క్రైస్తవుని ఎన్నికై ఉంటుందని అతడు వాదించినాడు. Richard B. Hays 1, 2 వచనములకు ఏటవాలు అక్షరములలో (italics) తన సంకలనములను ఉంచి అర్థము చెప్పినాడు:

> మీరు వ్రాసినవాటి విషయము. "స్త్రీని ముట్టకుండుట పురుషునికి మేలు" *అని నీవు చెప్పుచుండగా, పరిశుద్ధత మరియు పవిత్రత కొరకు వివాహమైన జంట మైథునములో కలువకుండ ఉండవలెనని నీవు ఉద్దేశించినావు. అయితే అది అవాస్తవము అవుటవలన* - ప్రతి భర్త తన సొంతభార్యతో మైథునము జరుపవలెను, అలాగే ప్రతి భార్య తన సొంతభర్తతో మైధునము జరుపవలెను.[2]

ఈ అర్థము పౌలు హెచ్చరిక యొక్క భావమును పట్టుకొంటుంది. సంకరతకు లొంగిపోవుటకు ప్రయత్నించేవారికి మరియు లైంగిక సంబంధము దేవుని దీవెన కలిగిన విశ్వాస పాత్రమైన వివాహబంధములోనే జరుగవలెనని ఒప్పింపబడిన వారికి ఇద్దరికి అపొస్తలుడు జాగ్రత్తగా మర్యాధను సూపించినాడు.

1 థెస్స. 4:1-8లో పౌలు హెచ్చరికలు ప్రస్తుత వాక్యభాగమును అర్థము చేసికొనుటకు సహాయకరముగా ఉంటాయి. Wayne A. Meeks రెండు వాక్యభాగములలో ప్రత్యేకించి కనబరచిన సాధారణ సూత్రము "జారత్వమును తప్పించుకొనుట, (*porneia*) అనే మాట అన్ని రకముల న్యాయవిరుద్ధమైన లైంగిక సంబంధములకు వాడ బడినది." అతడిలా వ్రాసినాడు, "సహజముగా, హెల్లేనియులు మరియు రోమా కాలములోని యూదులకు జరిగినట్లు, పౌలు సంబంధీకులైన క్రైస్తవుల ద్వారా ఒకరినే వివాహము చేసికొనుట అర్థం చేసికొనబడినది, సహజము అనగా జారత్వమును తప్పించుకొను (*porneia*) అనే సహజ మార్గ సూత్రము సూపిస్తుంది."[3] పౌలు వివేకవంతమైన దానికంటె భావోద్వేగమైన వాదమును (*ad hominem*) చేస్తున్నాడని చెప్పుటలో F. F. Bruce సరిగా వర్ణించినాడు. "జారత్వమును తప్పించు కొనుటకంటె [వివాహమునకు] మిన్నయైన ఉన్నత ఉద్దేశము కనుగొనబడలేదు"[4] అని అపొస్తలుని మాటలు సూచించుటలేదు. లైంగిక మరియు వివాహసంబంధములపై పౌలు హెచ్చరికకొరకైన ప్రారంభ విషయము, జీవితము కొరకు వివాహములో స్త్రీ పురుషుల మధ్య సమర్పణ, తన ప్రజలకొరకైన దేవుని సంకల్పములో ఇమిడియున్నది. వివాహములోనే భార్యా భర్తలు జీవితమును, సంబంధము, మరియు సహాయమును ఆనందిస్తారు (ఎఫెసీ. 5:25 చూడండి).

**వచనము 3.** మానవ అవసరతలలో మైథున సంబంధ కోరికను తెలుపుట అతి ప్రాముఖ్యము కాకపోతే, భార్య భర్తలకు మధ్య ఒప్పందము కొరకు అది ప్రాముఖ్యమైనది. భార్యలు భర్తలు వారి జీవిత భాగస్వాములకు లైంగిక అవసరతలను తీర్చుట వారి

పరస్పర బాధ్యతని పౌలు చెప్పినాడు. భార్యగాని భర్తగాని మైథునము ఆపవలెనని ఒక్కరే నిర్ణయము తీసికొనకుడదు. **భర్త భార్యకును ఆలాగుననే భార్య భర్తకును వారి వారి ధర్మములు నడుపవలెను**, భార్య భర్తలు ఒకరిని గూర్చి ఒకరు ఆలోచించవలెనని పౌలు ఉద్దేశము. కేవలము విద్యుక్త ధర్మముకొరకు తన శరీరమును జీవిత భాగస్వామికి అప్పగింపవలెనని ఆయన సూచించుట లేదు. వివాహసంబంధములోనే స్త్రీ పురుషుల మధ్య లైంగిక సంబంధము యొక్క నెరవేర్పు దేవునివలన దీవించబడుతుందని ఆయన స్థిరముగా చెప్పుచున్నాడు.

**వచనము 4.** భర్తగాని, భార్యగాని తమ శరీరములపై పూర్తి అధికారము కలిగిలేరని పౌలు చెప్పుట మొదటి శతాబ్దపు గ్రీకు-రోమా సమాజములో నివసించువారికి వింతగా అనిపించినదనుటలో అనుమానము లేదు. వారి పురుషాధికార అన్య సంస్కృతిలో, భార్య శరీరముపై భర్తకు పూర్తి అధికారము కలదని తలంచి ఉంటారు. తన భర్త శరీరముపై భార్యకూడ అధికారము కలిగియున్నదని అంగీకరించుట పురుషులకు బహు కష్టమైయుండవచ్చును.

అపొస్తలుని బోధ భార్యలను భర్తలను సమానము చేసినది: **భర్తకేగాని భార్యకు తన దేహముపైని అధికారము లేదు; ఆలాగున భార్యకేగాని భర్తకు తన దేహముపైని అధికారము లేదు.** ఒకరిని వివాహము చేసికొనినచో అలా చేసికొనబడిన స్త్రీ ఆ వ్యక్తితో ఏకమౌవుతుంది. తనను తానను అప్పగించుకొని తన జంటను తనతో భాగముగా స్వీకరించుట. వివాహములో అతను, ఆమె వారి శరీరపు హక్కులను ప్రత్యేకముగా ఒకరికి ఇచ్చివేస్తారు. లైంగిక కోరిక పరస్పరమైనది; నిలిపి ఉంచటానికో లేక అనుమతించటానికో అది దయ కాదు. భర్త భార్యలిరువురి అవసరతలు, కోరికలను ఆలోచించుట గౌరవించుట భార్య భర్తలిరువురికి మూల సూత్రము.

**వచనము 5.** మనస్సులో ఈ ఉద్దేశములతో, తిన్ననైన నిషేధమును పౌలు క్రైస్తవులకు తెలిపినాడు: **ఒకరినొకరు ఎడబాయకుడి.** ఈ నిషేధము కనీసము రెండు విధములై ఉండవచ్చును. నిషేధింపబడిన దానిని ఇతరులు ఎప్పటికి ప్రారంభించకూడదని అది ఆజ్ఞాపించియుండవచ్చును లేక వారు ఏ పనిని చేస్తున్నారో దానిని ఆపవలెనని వారు ఆజ్ఞాపింపబడి యుండవచ్చును. ఈ రెండు రకముల నిషేధముల మధ్య గ్రీకు చక్కటి ప్రత్యేకతను చూపినది; ఇంగ్లీష్ఒక ప్రత్యేకముగా చూపదు. వారు ఏమి చేస్తున్నారో దానిని చేయుట అపమని (μὴ ἀποστερεῖτε, *mē apostereite*) పౌలు కొరింథీయులకు చెప్పినాడు. భర్తలు, భార్యలు ఒకరినుండి ఒకరు ఏ స్థాయిలో వివాహ హక్కులను నిలిపి ఉంచుతున్నారో, దానిని వారు క్రైస్తవులకు అనంగీకార యోగ్యమైన విధానములో నిర్వహిస్తున్నారు. వివాహములో విహితమైన దానిపై క్రీస్తు ఏ నిషేధమును ఉంచలేదు. లైంగికవాంఛ సహజముగా చెడ్డది లేక దుర్బలపఱచునది కాదు. భర్త భార్య ఇరువురు పరస్పర ప్రేమను పంచుకొనుటకు మరియు వారి జాతిని ఉత్పత్తి చేయుట కొరకు వివాహ సంబంధములో మైథునము దేవుడు వారికిచ్చిన వరము.

సాధారణ సూత్రము యొక్క ఒక అంచనా అపొస్తలుని మనస్సును దాటిపోయినది. **ప్రార్థనకు సావకాశము** కలుగునట్లు **కొంతకాలము ఉభయుల సమ్మతిచొప్పున** లైంగిక

సంబంధమును విడిచిపెట్టవలెనని ఆ జంట పరస్పరము కోరినట్లయితే, వారు అలా చేయవచ్చును. కొరింథులో కొన్ని వివాహజంటలు ఈ అభ్యాసమును కొనసాగించుచున్నందున పౌలు బహుశా ఈ మినహాయింపు తీసికొనివచ్చి ఉంటాడు. అలాంటి ఒప్పందములో అతడు ఏ హానిని కనుగొనలేదు; వాస్తవమునకు అది వారిని దేవునితో మరియు వారు ఒకరితో ఒకరు మరి దగ్గరగా కలిసియుండునట్లు బంధించి ఉంచుతుంది.

లైంగిక సంపర్కములో ఏకపక్షముగా ఇతరులను నిలిపి ఉంచుటనుండి క్రైస్తవ వివాహములో రెండు పక్షములను పౌలు నిషేధించి నాడు. రెండు పక్షములు పరస్పర అంగీకారముతో ఆత్మీయ ఎదుగుదలను వెదకినప్పుడు పౌలు ఒక మినహాయింపుతో నిషేధమును సరిదిద్దినాడు. 7:2లో అతడు చెప్పిన విషయముపైపు వెనుకకు సూపించుట ద్వారా అతడు విషయమును సమగ్రము చేసినాడు. స్త్రీ పురుషులిద్దరిలో ఎక్కువమందిలో దేవుడు శక్తివంతమైన లైంగిక ఆకలి లేక ప్రేరణను ఉంచినాడు. ఎవరు దానిని అల్పమైనదిగా చూడకూడదు. ఆశచూపి వంచించుటకు లేకపోతే ఆత్మనాశనము చేసికొను పాపములోనికి భక్తిగల ప్రజలను నడిపించుటకు; సాతానుడు ప్రేరణను వాడినాడు మరియు దానిని వాడు నిరంతరము వాడుతూనే ఉంటాడు. వారి ప్రార్థనా సమయము ముగింపునకు వచ్చినప్పుడు, **ఇద్దరు తిరిగి కలిసికొనవలెను**. అలా చేయుటలో తప్పిపోవుట, **మనస్సు నిలుపలేకపోయినప్పుడు** వారిని **శోధించుటకు** సాతానును అనుమతించినట్లు అవుతుంది.

**వచనములు 6, 7. ఇది నా హితోపదేశమేగాని ఆజ్ఞ కాదు**, అని పౌలు వివరించినాడు. "ఇది" అనుమాట వివాహమును గూర్చిన పౌలు హెచ్చరికలను సూచిస్తుండవచ్చును. ఆ విషయములో, పౌలు చేసిన "హితోపదేశము" క్రైస్తవుల కొరకైనది, వివాహము చేసికొనటమా లేక మానటమా అనేది "తనకున్న కృపావరము" (7:7) పై ఆధారపడి ఉంటుంది. "ఇది" అతి సాధారణముగా, వారిని వారు ప్రార్థన కొరకు సమర్పించు కొనునట్లు క్రైస్తవులు కొంతకాలము ఎడబాసిన తరువాత వెంటనే జరుగు విషయమును సూచిస్తుంది. అపొస్తలుడు ఈ అభ్యాసమును ఆజ్ఞాపించుటలేదు లేక మెచ్చుకొనుటలేదు.

అపొస్తలుడు తాను స్పష్టముగా ఉండవలెననుకొనినాడు. ఒక వివాహ భాగస్వామితో లైంగిక సంబంధమును నిలిపి ఉంచుట పరిశుద్ధతకు గురుతు కాదు, లేక వారి ప్రార్థనా విన్నపములను దేవుడు మరి ఎక్కువగా వినుటకు ప్రేమతో మొగ్గు చూపుతాడనుటకు అది కారణము కానేరదు. ఒక వివాహ భాగస్వామితో లైంగిక సంబంధమును భాగస్వాములిద్దరి సమ్మతితో కొంతకాలము నిలిపిఉంచు ఎన్నిక కచ్చితముగా సొంత వ్యవహారము. "హితోపదేశమేగాని ఆజ్ఞకాదు" అనుటద్వారా పౌలు ఆ అభ్యాసమును అనుమతించినాడు. సంపర్కమును మానుకొనుటవలన వారి ప్రార్థన మరింత ఫలవంతముగా ఉంటుందనునది తప్పనిసరైన సత్యముకాదు. వివాహము మరియు వివాహములోని అన్యోన్యసంబంధములన్నీ కలిపి, మర్యాద మరియు జీవన విధానములో పరిశుద్ధతయైయున్నవని, పౌలు మాటలన్నింటిలో విస్తారమైన స్పష్టత ఉన్నది.

**మనుష్యులందరు నావలె ఉండ గోరుచున్నాను** అని పౌలు వ్రాసినప్పుడు, అందరు అవివాహితులుగా ఉండవలెనని అతని కోరిక అనునది అర్థవంతముగా ఉన్నది. వివాహ సంబంధమును పవిత్రమైనదని నమ్మియున్న తరువాత ఆయన ఇలాంటి ప్రకటన ఎందుకు చేసినాడు? లైంగిక శోధనల విషయములో చాలామంది అంత బలముగా ఉండరని అతడు అనుకొనుట, ఒకవేళ అపొస్తలుని ఉద్దేశమైయుండవచ్చును. ఇంతవరకు స్పష్టముగా ఉన్నది: అతను ఇంతకుముందు చెప్పినదానినుండి పౌలు వెనుకకు తగ్గలేదు. కుటుంబ జీవితమును విచ్ఛిన్నముచేయు శక్తులు, క్రీస్తుతో సహజీవనము చేయుటలో వివాహ అన్యోన్యతను మరియు విశ్వాస్యతను కష్టతరము చేస్తాయని అతడు సమ్మతించినాడు. లైంగిక సంబంధమును నిలిపి ఉంచుటలో తన సొంత సామర్థ్యము తక్కువగా ఉన్న ఎవనిమీద అపొస్తలుడు ఆత్మసంబంధమైన నీడను పరచలేదు, అతడిలా చెప్పినాడు, **అయినను ఒకడొక విధమునను మరియొకడు మరియొక విధమునను ప్రతి మనుష్యుడు తనకున్న కృపావరమును దేవునివలన పొందియున్నాడు.** లైంగిక సంబంధమును నిలిపి ఉంచుట, దేవుని సేవించుటకు సంపూర్ణ జీవితమును అంకితము చేయుటకు అతనిని అనుమతించినది, అయితే అతడు అభ్యసించిన దానిని అందరు తప్పనిసరిగా అభ్యసించవలసిన పనిలేదు. కొరింథులోని క్రైస్తవులపై ఉన్న వత్తిడులు అలాంటి పరిస్థితులలో వారు వివాహము చేసికొనుట మంచిది కాదని ఆలోచించుటకు పౌలుకు కారణమైన్నట్లు కనిపిస్తుంది (7:26 చూడండి).

ఆ విషయములలో పౌలు ముగింపు బోధలలో, రెండు విషయము లను నొక్కి చెప్పవలసియున్నది. (1) స్త్రీలోను పురుషునిలోను దేవుడు లైంగిక కోరికలను ఉంచియున్నాడు. అది సంతానోత్పత్తి కొరకు ఇవ్వబడిన శక్తివంతమైన కోరిక, అయితే ప్రాముఖ్యమైన భావోద్వేగ మరియు భౌతిక అవసరతల యొక్క తృప్తిని దాని ద్వారా దేవుడు సాధ్యము చేసినాడు కూడ. (2) లైంగిక కోరికలను తృప్తిపరచుకొనుటకు, లైంగికముగా ఇతరులను దోచుకొనుటగాని లేక ఇతర వ్యక్తుల అవసరతలను దోచుకొనుట గాని, క్రైస్తవునికి అంగీకారయోగ్యమైనది కాదు. దేవుని ఆలయముగా శరీరమును (6:19; 3:16 చూడండి), పరిశుద్ధముగా ఉంచవలసియున్నది (1 థెస్స. 4:3 చూడండి).

## "అవివాహితులకు," "విధవరాండ్రకు" మరియు "వివాహితులకు" సలహా (7:8-11)

కొరింథులోని అసాధారణ పరిస్థితుల దృష్టిలో, వివాహము చేసికొన కుండుట వారికి మేలు అని ఒక సాధారణ సూత్రమును పౌలు ప్రకటించినాడు (7:27). అదే సమయములో, అతడు ప్రజలమధ్య సాంఘీక, ఆత్మీయ మరియు భౌతిక వ్యత్యాసములను గమనించినాడు (7:7). వివాహము పాపభరితమైనదని అతడు చెప్పలేదు; వివాహబంధములో సంపర్కములు పాపము కాదు. ఒకడు క్రైస్తవుడగు

సమయములో అతని సాంఘీక స్థాయి ఏమైనప్పటికి, ఆ స్థితిలో అతడు కొనసాగుట మంచిదని అపొస్తలుడు సమర్థించినాడు. 7:17-24లో అతడు సాధారణ సూత్రమును విస్తరించినాడు. వివాహితుడైనా, అవివాహితుడైనా, అతడు లేక ఆమె పిలువబడిన స్థితిలోనే ఉండుట క్రైస్తవునికి మంచిది (7:24). ఒకని బాహ్యస్థాయి లేక హోదా అతడు, ఆమె దేవునితో సంబంధము కలిగియుండుటకంటె ఎక్కువ కాదు. రక్షణ, నిత్యజీవము కొరకైన నిరీక్షణ, ఈ లోకసంబంధ వ్యవహారములలో క్రొత్త దృశ్యములను తీసికొనివస్తాయి. ఆ విస్తృత రూపములోనే, అపొస్తలుడు, అవివాహితులకు అన్వయించుటకు మరియు వివాహితులకు అన్వయించుటకు కొన్ని ప్రత్యేక ఉపదేశములవైపు తన శ్రద్ధను త్రిప్పినాడు.

**8నావలెనుండుట వారికి మేలని పెండ్లికాని వారితోను విధవరాండ్రతోను చెప్పుచున్నాను. 9అయితే మనస్సు నిలుపలేనియెడల పెండ్లిచేసికొన వచ్చును; కామతప్తులగుటకంటె పెండ్లిచేసికొనుట మేలు. 10మరియు పెండ్లియైనవారికి నేనుకాదు ప్రభువే ఆజ్ఞాపించునదేమనగా, భార్య భర్తను ఎడబాయకూడదు. 11ఎడబాసినయెడల పెండ్లిచేసి కొనకుండవలెను; లేదా, తన భర్తతో సమాధానపడవలెను. మరియు భర్త తన భార్యను పరిత్యజింప కూడదు.**

**వచనము 8.** పౌలు అవివాహితులుగా ఉన్న కన్యకలను గూర్చి 7:25-31లో మరియు విధవరాండ్రుగా ఉన్న వారిని గూర్చి 7:39, 40లో సంబోధించినాడు. **పెండ్లికానివారికి** [τοῖς ἀγάμοις, *tois agamois*] **విధవరాండ్రకు** ఈ సమయములోనే అతడు ఉపదేశములను ఎందుకు జొప్పించినాడు? కొరింథీ క్రైస్తవులు, ఈ రోజులలోవలె, వివిధ కారణములతో "అవివాహితులుగా" ఉండి ఉంటారని అతడు ఆలోచించిఉంటాడు. బహుశా కొంతమంది యువకులు ఎప్పటికి వివాహము చేసికొనకుండానే ఉండి ఉంటారు; అయితే ఇతరులు విడాకులు తీసికొని ఉండిఉంటారు, లేక వారి భాగస్వాములు మరణించి ఉంటారు. కొరింథులో అవివాహితులందరు కన్యకలు కారు, అయితే అవివాహితుల ఒక ప్రత్యేక గుంపు ఉన్నారని అపొస్తలుడు నమ్ముటకు కారణమేమైనా ఉన్నదా, కన్యకలు కానివారు అతని మనస్సులో ఉన్నారా? "విధవరాండ్రకు" అతడు చేసిన అవే హెచ్చరికలతో అవివాహితులను సంబోధించుట కేవలము యాదృచ్ఛికమా? ఒకవేళ కాకపోవచ్చును. కన్యకలకు, విధవరాండ్రకు పౌలు పత్రిక వేరువేరు ఉపదేశములను ఇచ్చియుండుటవలన, ఈ సందర్భములో అవివాహితులు మరియు విధవరాండ్రు ప్రత్యేకముగా వారి భాగస్వాములు మరణించిన స్త్రీ పురుషులై యుండవచ్చును. "అవివాహితులు" బహుశా భార్య లేక భర్త చనిపోయినవారిని సూచిస్తుంది. ఒకవేళ విషయమదైతే, 7:7యొక్క ఉద్దేశమును పౌలు ఎందుకు పదేపదే చెప్పినాడో తేలికగా అర్థమవుతుంది. అవివాహితులకు మరియు విధవరాండ్రకు **నావలె ఉండుట వారికి మేలు** అనగా ఒంటరిగా ఉండుట మేలని అతడు వ్రాసినాడు.

**వచనము 9.** ఈ సమయములో విధవరాండ్రు మరియు భార్యలు చనిపోయినవారు వివాహము చేసికొనకుండ ఉండవలెనని సలహా ఇవ్వబడుతుండగా, వారు వివాహము

చేసికొనుటకూడ అంగీకార యోగ్యమైనదే. అనేక విషయములలో, మనస్సు నిలుపలేకపోవుట ఇష్టానుసారముగా నడుచుకొను పాపమునకు సహకరిస్తుంది. గలతీ. 5:23లో ఆత్మఫలములకు మరియు 2 పేతురు 1:6లోని క్రైస్తవ నైతికతల జాబితాకు రెండు సాధారణమైన లక్షణములలో **మనస్సు నిలుపలేకపోవుట** (ἐγκράτεια, *engkrateia*) ఒకటి.[5] ఒక అవివాహితునికు ఆత్మనిగ్రహము లేకపోయినట్లయితే వివాహమునకు బయట లైంగిక కోరికను తీర్చుకొనుటకు బహుశా శోధింపబడవచ్చును, అప్పుడది కచ్చితముగా పాపమౌతుంది.

ఒకవేళ పౌలు వారి భాగస్వాములు చనిపోయిన స్త్రీ పురుషులతో మాటలాడుచున్నట్లయితే, కొందరు పురుషులు వేశ్యలను కలిసికొని, అంగీకారము కాని విధానములో కోరికలను తీర్చుకొనుటద్వారా, ఆత్మ నిగ్రహము (మనస్సు నిలుపలేకపోవుట) లేనివారిగా రుజువౌతుంది (6:15-20 చూడండి). ఆత్మనిగ్రహము కలిగినవారు వివాహము చేసికొనకుండ ఉండుట మంచిది. **కామతప్తులగుటకంటె పెండ్లిచేసికొనుట మేలు** అని అతడు తరువాత చెప్పినాడు. "మనోవికారముతో" అను మాటను, వచనమును సరైన విధానములో అర్థము చేసికొనునట్లు తర్జుమాధారులు ఏమి నమ్మినారో కొనుగొనుటకు NASB ఏటవాలుగా చేర్చినది, అయితే మరొక సానుకూలత ఉన్నది. అగ్ని, కాలుట అను మాటలు తరచుగా లేఖనములలో తీర్పుతో సంబంధము కలిగియున్నవి (ఉదా: మత్తయి 3:11, 12 చూడండి). కామక్రోధము భార్యలు చనిపోయినవారిని దహించివేయవచ్చును తద్వారా తీవ్రమైన తీర్పులో దేవునితో నిత్య ఎడబాటునకు కారణము కావచ్చును. కాబట్టి ఎవరైతే లైంగిక సంపర్క పాపమునకు లోనైనారో వారు కామముతో దహింపబడకుండ వివాహము చేసికొనవలెనని పౌలు చెప్పుచున్నాడు. ఈ సందర్భములో, ఆత్మనిగ్రహము కోల్పోయిన పెద్దలవలె, అతని సంబంధము కోరికలతో మండుతున్న యౌవ్వనులతో లేదు. లైంగిక కోరికల శోధనలు యౌవనులను వినాయించెడివి కావు.

**వచనములు 10, 11.** భార్యలు చనిపోయినవారు మరియు విధవరాండ్రు పునర్వివాహము చేసికొనుటకు ప్రత్యక్షముగా అన్వయింప దగిన ప్రభువు చేసిన ప్రకటనలు ఏవి పౌలుకు తెలియదు, అయితే భర్తలకు, భార్యలకు వివాహము యొక్క శ్రేష్టతను గూర్చి ప్రభువు ప్రత్యేకమైన ఉపదేశములను ఇచ్చినాడు. వివాహము చేసికొనినవారు వారి వివాహ నిబంధనలను విడిచిపెట్టకూడదు. **భార్య భర్తను ఎడబాయకూడదు భర్త తన భార్యను పరిత్యజింపకూడదు.**

ప్రభువునుండి అతడేమి ఉదహరించినాడో మరియు ప్రభువుయొక్క అపొస్తలుడుగా అతడేమి చెప్పినాడో ఆ రెండింటి మధ్య తేడాను క్రైస్తవులు బాగుగా ఎరిగియుండవలెను. ఆత్మద్వారా నడిపింపబడిన అపొస్తలుని మాటలు విశ్వాసులకు అధికారపూర్వకమైనవి (7:40 చూడండి). అతని రచనలలో, దైవ ప్రకటనలు లేనిచోట దేవుని అధికారము లేదని సంఘము తలంచకూడదు.

వివాహములో ఒకేఒక భాగస్వామి క్రైస్తవుడవుటవలన (7:12-16), 10, 11 వచనములలో అతడు సంబోధించిన వివాహితులు క్రైస్తవ జంటలని, తరువాత అపొస్తలుడు వ్యవహరించిన విషయము సూచిస్తుంది. వివాహములోని ఏ భాగస్వామి

తన సహచరుని/సహచరురాలిని ఎడబాయకూడదు (7:11). విడాకులు ఎన్నుకొను అవకాశములు కావు. వివాహముకంటె బ్రహ్మచర్యము ఎక్కువ పరిశుద్ధమైన స్థితి కాబట్టి విడాకులు యుక్తమైనవని ఎవరైనా అనుకొన్నట్లయితే అది తప్పు. వివాహము మరియు పానుపు నిష్కళంకమైనవి (హెబ్రీ. 13:4 చూడండి).

వివాహములు కాపాడబడుటకు అని అలంకారముగా చెప్పబడినప్పటికి, కొన్నిసార్లు ప్రజలు వివాహము చేసికొనినప్పుడు తప్పు చేస్తారని అనుకొనుటను అపొస్తలుడు గుర్తించినాడు. అసమాన్య పరిస్థితులలో, విడిపోవుట యుక్తమని అపొస్తలుడు గుర్తించినాడు; అయితే అతడు పునర్వివాహము ఎన్నిక కాదని స్పష్టముగా చెప్పినాడు: **(భార్య భర్తను ఎడబాయకూడదు ఎడబాసినయెడల పెండ్లిచేసికొనకుండవలెను; లేదా, తన భర్తతో సమాధానపడవలెను).** తన భర్తను విడనాడిన భార్య మరల వివాహము చేసికొనకుండ ఉండవలెను లేక తన భర్తతో సమాధాన పడవలెను. ఆ సూత్రమునకు అపొస్తలుడు ఏ వినాయింపులను ఇవ్వ లేదు. భార్యకు ఏమైతే అన్వయించబడినదో అదే భర్తకుకూడ అన్వయించ బడుతుంది. సమాన పదములతో అతడు ఇద్దరిని సంబోధించినాడు.

## విశ్వాసి అవిశ్వాసిని వివామము

## చేసికొనుటనుగూర్చిన సలహా (7:12-16)

గ్రీకు ప్రపంచపు పురుషాధిక్య సమాజములో, కుటుంబ యజమానియైన తండ్రి యొక్క మతము సాధారణముగా కుటుంబ మంతటికి అనగా భార్య, పిల్లలు మరియు బానిసలందరి మతము అవుతుంది. కొర్నేలీ (అపొ. 10:24, 48 చూడండి) మరియు ఫిలిప్పీలోని జైలు అధికారి (అపొ. 16:33) తమ కుటుంబమంతటితో మార్పు చెందినారు. సాధారణ గ్రీకు మతహద్దులలో, ఒక వ్యక్తో లేక కుటుంబమో క్రొత్త దేవతను అంగీకరించినప్పుడు అది చాలా అల్ప విషయమవుతుంది ఎందుకంటె, ఈ పత్రికలో పౌలు "దేవతలనబడినవారు ప్రభువులనబడినవారు అనేకులున్నారు" (8:5) అని తరువాత చెప్పినాడు. అలాంటి ఏర్పాటులో, ప్రతివారు అదే విధమైన మతమును అవలంభిస్తున్నంత కాలము, భార్య భర్తలమధ్య పెద్దచర్చ లేకుండానే భార్యలు, భర్తలు వేరువేరు దేవతలను ఎన్నుకొంటారు. గ్రీకు-రోమా మతములో, ఏ దేవత మరొకరికంటె ఎక్కువ కాదు.

క్రైస్తవ్యము తెరమీదికి వచ్చినప్పుడు, యేసుక్రీస్తు యొక్క తండ్రియైన దేవుడు తప్ప మరొక దేవుడు లేడని అది చెప్పుకొనుటవలన చాలా భయంకరమైన వ్యతిరేకత రేగినది. ఒకడు యేసుక్రీస్తును సేవించినట్లయితే, మిగతా దేవుతలందరిని బహిష్కరించినట్లవుతుంది. వారు ఇంతకుముందు ఆరాధించిన వీధులలోని దేవాలయములను క్రైస్తవులు తిరస్కరిస్తున్నారు. వారు సమర్పించుకొనిన దేవతల పండుగలలో సమాజముతో పాలుపొందు ఆహ్వానమును వారు విసర్జించినారు. క్రైస్తవులకు, అన్యుల దేవాలయము లలోని దేవతల ప్రసిద్ధ భావకత్వపు కట్టుకథలు

సిగ్గుమాలినవి. ఈ కారణములన్నిటిని బట్టి, వివాహములో ఒక భాగస్వామే క్రైస్తవుడైనప్పుడు, ఒకే మతమును పంచుకొనిన జంటలమధ్య ఉన్న వత్తిడి, సామర్థ్యము ఈ భార్య భర్తల మధ్య ఎక్కువగా ఉంటుంది. క్రీస్తుద్వారా దేవునివైపునకు తిరుగుట కేవలము మరొక దేవుతను చేర్చుకోవటము కాదు.

అవివాహితులు వివాహము చేసికొనుటకు "ప్రభువునందు మాత్రమే పెండ్లి చేసికొనవలెను" (7:39) అను పౌలు సలహాను కచ్చితముగా అనుసరించి ఉంటారు; అయితే కొన్నిసార్లు వివాహములో అన్యుడైన భాగస్వామి క్రైస్తవుడైనప్పుడు, రెండవ వ్యక్తి క్రీస్తువైపు మారుటకు తిరస్కరిస్తారు. ఇది ప్రశ్నలను రేపుతుంది. ఒక వ్యక్తి క్రైస్తవుడైనప్పుడు భార్యో, భర్తో అన్యుడుగా మిగిలిపోతే, సంక్షోభమును తప్పించుకొనుట కొరకు అన్య భాగస్వామిని విడిచిపెట్టుట క్రైస్తవునికి యుక్తమవుతుందా? విగ్రహారాధిక భాగస్వామితో అన్యోన్య సహవాసము కలిగియుండుట ద్వారా క్రైస్తవుని పరిశుద్ధత కళంకితమవుతుందా? పత్రికలో ఈ ప్రశ్నలను స్పష్టముగా అడిగినా, అడుగకపోయినా పౌలుకిది ప్రాముఖ్యమైనది కాదు. కొరింథీ క్రైస్తవులు నివసించు సాంఘీక పరిస్థితులతో వ్యవహరించుట పౌలుకు అవసరమైయున్నది.

**12ప్రభువుకాదు నేనే తక్కినవారితో చెప్పునదేమనగా-ఏ సహోదరునికైనను అవిశ్వాసురాలైన భార్యయుండి, ఆమె అతనితో కాపురము చేయ నిష్టపడినయెడల, అతడు ఆమెను పరిత్యజింపకూడదు. 13మరియు ఏ స్త్రీకైనను అవిశ్వాసియైన భర్తయుండి, ఆమెతో కాపురము చేయ నిష్టపడిన యెడల, ఆమె అతని పరిత్యజింపకూడదు. 14అవిశ్వాసియైన భర్త భార్యనుబట్టి పరిశుద్ధపరచబడును; అవిశ్వాసురాలైన భార్య విశ్వాసియైన భర్తనుబట్టి పరిశుద్ధపరచబడును. లేనియెడల మీ పిల్లలు అపవిత్రులైయుందురు, ఇప్పుడైతే వారు పవిత్రులు. 15అయితే అవిశ్వాసియైనవాడు ఎడబాసిన ఎడబాయవచ్చును; అట్టి సందర్భములో సహోదరునికైనను సహోదరికైనను నిర్బంధము లేదు. సమాధానముగా ఉండుటకు దేవుడు మనలను పిలిచియున్నాడు. 16ఓ స్త్రీ, నీ భర్తను రక్షించెదవో లేదో నీకేమి తెలియును? ఓ పురుషుడా, నీ భార్యను రక్షించెదవో లేదో నీకేమి తెలియును?**

**వచనము 12.** వివాహములో ఇద్దరు భాగస్వాములు క్రైస్తవులయిన సందర్భములోవలె కాక, క్రీస్తు బోధలలో అవిశ్వాసులను వివాహము చేసికొనుటలో క్రైస్తవుని బాధ్యత ప్రత్యక్షముగా సంబోధింపబడలేదు. అయినప్పటికి, పరిశుద్ధాత్మ నడిపింపుపై ఆధారపడి (2:13), పౌలు అప్పుడున్న పరిస్థితికి ప్రభువు సందేశమును విస్తరించుటకు వెనుకాడలేదు. యేసు మాటల వెనుక ఉన్నట్లే, అపొస్తలుని మాటల వెనుక కచ్చితముగా దేవుని సొంత బయలుపాటు నిలిచియున్నది.

అపొస్తలుడు ఇంతకుముందే క్రైస్తవుల మధ్య వివాహములను చర్చించినాడు (7:10, 11). దానితో పాటు, అతడు "పెండ్లికానివారితోను విధవరాండ్రతోను" కొన్ని సూచనలు చేసియున్నాడు (7:8, 9). మిగిలినవారు అవిశ్వాసులను వివాహము చేసికొనినవారు. యూదులను వివాహము చేసికొనిన క్రైస్తవులకు కూడ అపొస్తలుని సూచనలు అన్వయించబడినవని అనుకొనవచ్చును.

అవిశ్వాసులను వివామము చేసికొనిన విశ్వాసులకు అపొస్తలుని మొదటి మాటలు 7:10, 11లో అతడు చేసిన ప్రకటనలను బలపరచినవి. భార్య భర్తను ఎడబాయకూడదు ("అతనిని పరిత్యజింపకూడదు"; 7:13), మరియు భర్త తన భార్యను పరిత్యజింపకూడదు. అయితే, వివాహమును కొనసాగించుటకు భార్య భర్తల ఇరువురి సమ్మతి అవసరమై ఉన్నదని పౌలు గుర్తించినాడు. నేడు కొన్ని ప్రభుత్వములు వివాహము విడాకులలో అధిక సంబంధము కలిగియున్నట్లు, పౌలు కాలములో, ఆ దేశములో అంతగా లేదు. David E. Garland "వివాహితులు పరస్పరము అంగీకరించుట ద్వారా లేక ఒకరు ఏకపక్షముగా వివాహమును కాదనుకొనుట ద్వారా వారి సంబంధమును తిరస్కరించినప్పుడు వివాహము అంతమవుతుంది. ఐక్యతకు ముగింపు పలుకు ఉద్దేశముతో ఒకరు కేవలము గృహమును విడిచి బయటకు వెళ్ళుట సరిపోతుంది" అని కనుగొనినాడు.[6]

**వచనము 13.** అవిశ్వాసియైన స్త్రీని వివాహమాడిన విశ్వాసియైన భర్తకు పౌలు అప్పుడే ఇచ్చిన సలహాను వెనుకకు త్రిప్పుట ద్వారా ఇద్దరకు సమానముగా అన్వయించవచ్చును. విశ్వాసియైన భర్త లేక భార్య తన సహచారి అవిశ్వాసియైనప్పుడు వివామబంధములో కొనసాగవచ్చును. అవిశ్వాసురాలైన భార్యను "అతడు ఆమెను పరిత్యజించకూడదు" (μὴ ἀφιέτω, *mē aphietō;* 7:12) అని చెప్పుటద్వారా పౌలు దానిని వ్యతిరేకముగా చెప్పినాడు, మరియు భార్య (అవిశ్వాసియైన భర్తను) **పరిత్యజింపకూడదు** (μὴ ἀφιέτω, *mē aphietō*). రెండు మాటలు అదే గ్రీకు మాటలద్వారా తర్జుమా చేయ బడినవి.

**వచనము 14.** వివాహములో అవిశ్వాసియైన భాగస్వామి విశ్వాసియైన భాగస్వామినిబట్టి **పరిశుద్ధపరచబడును** అని పౌలు గుర్తించినాడు. ఇది ప్రధానమైన వ్యాఖ్యానమైయుండవచ్చును, అయితే అది ఊహింపబడిన పరిస్థితి కాదు అని సందర్భము సూచించుచున్నది. క్రైస్తవుని శరీరము "పరిశుద్ధాత్మకు ఆలయమైయున్నది" (6:19) అని అపొస్తలుడు కొరింథీయులకు చెప్పినాడు. ఇతర విషయములలో, వేశ్యతో కలిసి కొనుటను అతడు నిషేధించినాడు ఎందుకంటే, అలా కలిసికొనువాడు "దానితో ఏక దేహమైయున్నాడు" (6:16). ఒక క్రైస్తవుడు తన అ విశ్వాసియైన సహచారితో లైంగిక సహవాసము కలిగియున్నట్లయితే, అవిశ్వాసితో ఏకశరీరము అవుటద్వారా అతడు, ఆమె ప్రభువును నిరుత్సాహపరుస్తున్నారా? విశ్వాసియైన సహచారి తన అవిశ్వాసియైన సహచరికి విడాకులు ఇచ్చుట, లేక కనీసము లైంగిక సంబంధమును వదలుకొనుట మంచిదికాదా? "కాదు" అని పౌలు జవాబిచ్చినాడు. వివాహమును కొనసాగించుట ప్రాముఖ్యము. "కాబట్టి పురుషుడు . . . తన భార్యను హత్తుకొనును" (ఆది. 2:24), "గనుక దేవుడు జతపరచినవారిని మనుష్యుడు వేరుపరచకూడదు" (మత్తయి 19:6) అను యేసు ప్రకటనతో నిర్దేశములను అపొస్తలుడు స్పష్టముగా రెట్టింపు చేసినాడు. సహచారి క్రైస్తవుడైనా కాకపోయినా వివాహ సంబంధమును కొనసాగింపవలసినదే, ఇంతవరకు అది విశ్వాసిద్వారా చేయబడు ఎన్నికయైయున్నది.

విశ్వాసి మరియు అవిశ్వాసియైన జంటలమధ్య లైంగిక సంబంధము, దేవునితో

క్రైస్తవ భాగస్వామి యొక్క సంబంధమునుబట్టి "పరిశుద్ధపరచ బడినది" (ἡγίασται, *hēgiastai*) అని అపొస్తలుడు స్థిరముగా చెప్పినాడు. అది దేవునికి అంగీకారమైనప్పుడు మరియు ఆయన సేవకు తగినదైనప్పుడు ఒక వ్యక్తి, వస్తువు, లేక ప్రవర్తన "పరిశుద్ధపరచబడుతుంది" (ἁγιάζω, *hagiazō*). మరొకరకముగా చెప్పుట, "అది పరిశుద్ధపరచబడినది" అనగా అది "పవిత్రమైనది." విశ్వాసిద్వారా అవిశ్వాసి పరిశుద్ధపరచ బడతాడు అని పౌలు చెప్పినప్పుడు, విశ్వాసియైన భాగస్వామికొరకు, క్రైస్తవునికి మరియు అతని అవిశ్వాసియైన భాగస్వామికి మధ్య ఉన్న సంబంధమును దేవుడు దీవించి అనుమతిస్తాడు అని అతడు రూఢిపరచినాడు.

ఇద్దరు భాగస్వాములు క్రైస్తవులు కాకపోతే సంగతేమిటి? ఇద్దరు అవిశ్వాస భాగస్వాముల లైంగిక సంబంధము దేవుని ద్వారా అనుమతించ బడుతుందా? పౌలుకు ఈ ప్రశ్న అంతగా ఆసక్తిలేని ప్రశ్న మాత్రమే కావచ్చును. క్రీస్తులేకుండ పెండ్లియైనవారు పెండ్లికానివారు ఇరువురు పాపములో తప్పిపోయినారు. అది పరిశుద్ధతయైన పరిశుద్ధత లేక పోయినా ఇద్దరు అవిశ్వాసుల మధ్య వివాహము అవశ్యముగా సంబంధము లేనిదని, తప్పిపోవుట అనునది ఇతర ఆలోచనలను అంతగా కప్పి వేసినది. ఒకడు దేవునినుండి విడిపోయి, నిత్యజీవము కొరకైన నిరీక్షణ లేకుండ, పాపపు ఊబిలో జీవిస్తున్నప్పుడు, వివాహములో లైంగిక సంపర్కము అంతగా పట్టించుకొనవలసినది కాదు. వివాహములో ఒకరు గాని లేక ఇద్దరు భాగస్వాములు క్రైస్తవులైనప్పుడు మాత్రమే దేవుని ద్వారా వివాహ నిబంధన పవిత్రపరచబడినదా లేదా అను సంబంధము లేకుండ అది ఆలోచించదగిన విషయమవుతుంది. ఎందుకంటె, అతడు లేక ఆమె రక్షింపబడినందున, విశ్వాసికొరకు వివాహములో లైంగిక సంబంధము పవిత్రపరచబడినది.

పౌలు తన తర్కమును ఒకమెట్టు ముందుకు తీసికొని వెళ్ళినాడు. ఎందుకంటె కనీసము ఒక భాగస్వామి విశ్వాసియైనప్పుడు వివాహములో లైంగిక సంపర్కము పవిత్రపరచబడినది, ఈ సంబంధములో పుట్టిన పిల్లలు పవిత్రపరచబడినారు. విషయమును నొక్కిచెప్పుటకు, అపొస్తలుడు పవిత్రసంబంధములో పుట్టిన పిల్లలకు మరియు అవిశ్వాసులకు పుట్టిన పిల్లలకు మధ్య వ్యత్యాసమును చూపినాడు. వివాహమైన విశ్వాసి మరియు అవిశ్వాసికి మధ్య లైంగిక సంబంధమును దేవుడు పవిత్రపరచక పోయినట్లయితే, అవిశ్వాసుల పిల్లలవలె వీరి **పిల్లలు అపవిత్రులై** యుండేవారు. పిల్లలు అపవిత్రులయ్యే అవకాశమును పౌలు ఎందుకు అనుమతించినాడు? ఒక బిడ్డ పాపములో పుట్టి దేవునిచేత నిందింపబడతారను ఏ సిద్ధాంతమునైనా మనము కొట్టివేయవచ్చును. పౌలుకు చాలా సంవత్సరములకు ముందు, ఆ విషయముపై యెహెజ్కేలు మాటలాడినాడు. "పాపము చేయువాడే మరణము నొందును; తండ్రియొక్క దోషశిక్షను కుమారుడు మోయడు" (18:20) అని అతడు చెప్పినాడు. తల్లి లేక తండ్రినుండి వారి వ్యక్తిగత దోషము పిల్లలకు బదిలీ అవుటకు పౌలుగాని యెహెజ్కేలు గాని అనుమతించలేదు.

Anthony C. Thiselton వివాహములో కనీసము ఒక భాగస్వామి క్రైస్తవులైతే ఆ భాగస్వామియొక్క పవిత్ర జీవితమునుబట్టి పిల్లలు పరిశుద్ధులౌతారని సూచించినాడు.

క్రైస్తవుడు, అవిశ్వాసియైన భాగస్వామి మరియు పిల్లలు ఇద్దరి విషయములో భక్తిగల జీవితము జీవించుటకు బలవంతపెట్టబడతాడు.[7] భాగస్వాములలో ఎవరు క్రైస్తవులు కానట్లయితే, క్రైస్తవుడు అందించు బోధ, నడిపింపు, ప్రభావములనుండి బిడ్డ లబ్ధిపొందదు గనుక ఆ భావములో పిల్లలు అపవిత్రులు. ఈ వాక్యభాగములో పౌలు చింత అవిశ్వాసులకు పుట్టిన పిల్లల గూర్చి కాదు. కనీసము వివాహములో ఒక భాగస్వామి క్రైస్తవులైతే, లైంగిక సంపర్కము గాని లేక పిల్లలను గర్భము ధరించుట గాని అపవిత్రతతో మలినము కావు అని అతడు అనుకూల దృక్పథముతో వాదిస్తున్నాడు.

**వచనము 15.** వివాహములో క్రైస్తవ భాగస్వామి క్రైస్తవులు కాని భాగ స్వామిని నియంత్రించటము కష్టమని పౌలు గుర్తించినాడు; అనగా అతడు, ఆమె వివాహములో కలిసుండమని అవిశ్వాసిని బలవంత పెట్టలేరు. వివాహము జీవితకాలము నిలిచి ఉండాలని దేవుడు అనుకొనినాడు; **అయితే**, పౌలు **అవిశ్వాసియైనవాడు ఎడబాసిన యెడబాయ వచ్చును**, అని వ్రాసినాడు. క్రైస్తవుడు కాని భాగస్వామి విడిచిపోవుట కోరుకొనినప్పుడు క్రైస్తవుడు లేక క్రైస్తవరాలు, నేరము చేసినట్లు అనుకొనరాదు. విడిచిపెట్టినవారు వివాహబంధములో కొనసాగవలసిన **నిర్బంధములేదు** అని అపొస్తలుడు జతచేసినాడు. విడిచిపెట్టక ముందు క్రైస్తవ భాగస్వామి "నిర్బంధములో ఉన్నాడని" పౌలు మాటలు సూచిస్తున్నట్లున్నాయి, అయితే ఎవరికి, లేక దేనికి వివాహబంధములో విశ్వాసి నిర్బంధములో ఉన్నాడు? వివాహము ఇద్దరకు సమానమైన నిర్బంధమా? వివాహమును కాపాడు బాధ్యత బలహీనమైన ఆధారముపై ఉన్నట్లు కనిపిస్తుంది, అయితే ఒకవేళ వివాహ భాగస్వామికి నిర్బంధములేదు అని పౌలు మనస్సులో ఉన్నట్లున్నది.

అవిశ్వాసియైన భాగస్వామి విశ్వాసియైన భాగస్వామిని విడిచిపెట్టినట్లయితే అతడు లేక ఆమె నిర్బంధములో లేరని పౌలు చెప్పినప్పుడు, అతని మనస్సులో సాంఘీక వివాహ వైఖరులు (వ్యక్తిగతమైనవి కావు) కలిగియున్నాడు. విడిచిపెట్టబడిన క్రైస్తవ భర్త లేక భార్య వివాహమును కాపాడుటకు; అతడు, ఆమె సమాజము ఎదురు చూస్తున్నట్ట చేయ శక్తిగల దానినంతటిని చేయాలని అనుకొకూడదు. పౌలు ప్రకటనను బలపరచు రుజువులు కొరింథీయులకు ఇంకా కావలెనంటే, **సమాధానముగా ఉండుటకు దేవుడు మనలను పిలిచియున్నాడు** అను పౌలు మాటను వారు ఆలోచించవలసియున్నది. క్రైస్తవ వివాహ భాగస్వామితో కలిసుండుటకు తిరస్కరించు అవిశ్వాసియైన భాగస్వామిని సంతోషపెట్టుటకు తన సామర్థ్యములను ఉపయోగించుట సమాధానముగా ఉండు పద్ధతి కాదు.

విడిచిపెట్టబడిన క్రైస్తవభాగస్వామి మరల వివాహము చేసికొనవచ్చును అను అర్థములో కొందరు ఈ వాక్యభాగమును తర్జుమాచేసినారు. ఈ విడిచిపెట్టబడుట కొన్నిసార్లు "పౌలు అవకాశములు"గా పిలువబడినది, అయితే తిరిగి వివాహము చేసికొనుటను గూర్చి పౌలు మాటలలో ఏమైనా ఉన్నట్లు కనుగొనుట కష్టము. విడాకులు తరువాత తిరిగి వివాహము చేసికొను అవకాశమును గూర్చి అపొస్తలుడు కొద్దిగా ఆలోచించి ఉండవచ్చును. అతడింతకుముందే, "భార్య భర్తను ఎడబాయకూడదు" (7:10) మరియు "భర్త తన భార్యను పరిత్యజింపకూడదు" (7:11)

అని చెప్పినాడు. వివాహమును కాపాడుటకు మూల్యముగా ప్రభువునందలి విశ్వాసమును త్యాగము చేయవలసివస్తే విడిచిపెట్టబడిన క్రైస్తవ భాగస్వామి అవిశ్వాసియైన భర్త లేక భార్యతో సంబంధమును కొనసాగించు బాధ్యత కలిగిలేరు. ఒకని విశ్వాసమును వదులుకొనుటకు ఏ మంచి కారణము చూపించబడదు. "15వ వచనములోని విడాకులకు విరుద్ధముగా క్రీస్తు యొక్క నిషేధము, వివాహమును ముగించవలెనని పట్టుబట్టు అవిశ్వాసియైన భాగస్వామి యొక్క కోరికకు విరోధముగా ఐక్యతను కొనసాగించుటకు విశ్వాసిని బానిసను చేయదు అని మాత్రమే పౌలు చెప్పుచున్నాడు."[8] వివాహమును కొనసాగించుటకు విశ్వాసి యొక్క స్వాతంత్ర్యపు బాధ్యత పునర్వివాహము కొరకైన ఏ ఉద్దేశమును సూచించుటలేదు.

**వచనము 16.** అతనికి వివాహమును గూర్చి ఉన్నత దృక్పథము కలిగియున్నందున - ఇద్దరు భాగస్వాములు మరియు సమాజము కొరకైన ప్రయోజనములను అనుకూలముగా అర్థము చేసికొనినందున - అవిశ్వాసులను వివాహమాడిన విశ్వాసులు వారున్నట్లే వివామమును కొనసాగించ వలెనని పౌలు కోరినాడు. అనగా అతడు వారి వివాహములను కాపాడమని వారిని ప్రోత్సహించినాడు. అయినప్పటికి, వివాహములో నిలిచి ఉండుటకు విశ్వాసికి అతడు మరొక కారణమును ఇచ్చినాడు. అవిశ్వాసిని వివాహము చేసికొనుట సువార్తీకరణ అవకాశ మును ఇస్తుంది. మాదిరి జీవితము మరియు క్రైస్తవ బోధ ద్వారా అవిశ్వాసి క్రీస్తును ఎరుగవచ్చును. **నీకేమి తెలియును?** అని అపొస్తలుడు అడిగినాడు, వాస్తవమునకు, "క్రైస్తవ భర్తో భార్యనో అవిశ్వాసియైన భాగస్వామిని రక్షణకు నడిపించవచ్చును."

7:15లో అవిశ్వాసియైన భాగస్వామి క్రీస్తుకు విరోధముగా కఠినపరచబడిన పరిస్థితులలో మాత్రమే పౌలు మాటలాడుతున్నాడని కొందరు అనుకొంటున్నారు. అలాంటి అవిశ్వాసిని క్రీస్తునొద్దకు నడిపించుటకు విశ్వాసికి తక్కువ అవకాశము ఉన్నందున, వివాహ భాగస్వామిని పోనివ్వండి మరియు వివాహమును కొనసాగించు ఏ ప్రయత్నము చేయవద్దని అపొస్తలుడు సలహా ఇచ్చినట్లు కొందరు వాదిస్తారు. ఈ తాత్పర్యము తప్పిపోయినది, విశ్వాసియైన భాగస్వామితో వివాహమును కొనసాగించమని పౌలు దానికి విరుద్ధముగా సలహా ఇచ్చినాడు.

భర్తలు తమ భార్యలను మార్చుటనుగూర్చి ఉదహరించకముందు భార్యలు తమ భర్తలను క్రీస్తు కొరకు సంపాదించమని పౌలు భార్యలతో మాటలాడినాడనునది స్పష్టమైయున్నది. కొరింథులోని సంఘములో పురుషుల కంటె స్త్రీలు ఎక్కువగా ఉన్నారా?[9] వివాహభాగస్వామిని క్రీస్తునొద్దకు నడిపించమని పేతురు అర్థించినప్పుడు, అతడు ప్రత్యేకముగా స్త్రీలను సంబోధించినాడు: "అటువలె స్త్రీలారా, మీరు మీ స్వపురుషులకు లోబడియుండుడి; అందువలన వారిలో ఎవరైనను వాక్యమునకు అవిధేయులైతే, వారు భయముతోకూడిన మీ పవిత్ర ప్రవర్తన చూచి, వాక్యము లేకుండనే తమ భార్యల నడవడివలన రాబట్టబడవచ్చును" (1 పేతురు 3:1, 2). ఒకడు ఏ వివరణనైనా ఇవ్వనివ్వండి, నేడు సంఘ సభ్యత్వములో స్త్రీలు అత్యధికమైన భాగస్వామ్యమును కలిగియున్నార నునది వాస్తవము.

## “దేవుడు ప్రతివానిని ఏ స్థితియందు పిలిచెనో” (7:17-24)

పౌలు, తీర్పులో ప్రజలందరు దేవుని యెదుట నిలువబడు సమయమైన యుగాంతమును గూర్చి ఆలోచిస్తున్నాడు. విశ్వాసము ద్వారా జీవించు ప్రయత్నము, దర్శన దినము, మరియు నిత్యజీవమును గూర్చిన నిరీక్షణ, క్రైస్తవుల నిర్ణయములను మరియు వారి అలవాటులను అదుపులో ఉంచుతాయి. కాబట్టి, శారీరకముగా మార్గము తప్పించు సాంఘీక బంధుత్వములతోఉన్న మితిమీరిన సంబంధమును అపొస్తలుడు తీర్పు తీర్చినాడు. వివాహము ఒక ప్రాముఖ్యమైన సాంఘీక బంధుత్వము, అయితే అది నిత్యత్వపు ఉద్దేశములో అంత ప్రాముఖ్యమైనది కాదు. కొరింథీ క్రైస్తవులు వివాహ బంధమును దేవునితో వారికున్న సంబంధముతో చాలా దగ్గరగా జోడించినారు. వివాహముగాని లేక ఇతర సాంఘీక సంబంధములుగాని, క్రీస్తును ఒప్పుకొని విధేయత చూపుటకు, పూర్తిగా మార్చుకొనవలసిన అవసరములేదు. ప్రభువు రాకపై దృష్టిపెట్టువారికి భూసంబంధ బంధములు క్రొత్త అర్థములను ఇస్తాయి. కాల ముగింపును దృష్టిలో పెట్టుకొని చూస్తే, ఇంతకుముందు ఒకడు ప్రాముఖ్యమని ఎంచుకొనినవి ఇప్పుడంత ప్రాముఖ్యమైనవి కావు. కాబట్టి క్రీస్తుద్వారా పిలువబడినప్పుడు వివాహమైనవాడు దానిని కొనసాగించవలెనని అపొస్తలుడు సలహా ఇచ్చినాడు. భర్త, భార్య లేకుండ ఉన్నవారు వివాహము చేసికొనకుండ ఉండవలెనని సలహా ఇవ్వబడినారు. “కాలము సంకుచితమైయున్నది గనుక” (7:29), “ఆ స్థితియందే నడుచుకొనవలెను” అని అపొస్తలుడు ప్రత్యేకముగా చెప్పినాడు.

వివాహసంబంధములను గూర్చి ఆయన వారికేమి చెప్పినాడో వాటిని ఉదహరించుటకు లేక బలపరచుటకు, పౌలు ఇతర సాంఘీక అంతర్ చర్యలవైపు తిరిగినాడు. ఒకడు యూదుడుగానో లేక అన్యజనుడుగానో; సున్నతి పొందినవాడుగానో లేక సున్నతి పొందనివాడుగానో పిలువబడి యుండవచ్చును. క్రైస్తవునికి జాతి గుర్తింపులు ప్రాముఖ్యమైనవి కావు. శరీరములో ఉన్న గుర్తులద్వారా తెలియజేయబడిన పాత మత విశ్వాసములు ఇప్పుడు అర్థములేనివి. ఒక పాపి బానిసగా ఉన్నప్పుడో లేక స్వతంత్రుడుగా ఉన్నప్పుడో క్రీస్తును ధరించుకొనవచ్చును. ప్రతి ఒక్కరు వారి ప్రస్తుత సాంఘీక స్థాయిని మరియు దానిని అనుసరించుటలో వచ్చే శ్రమలను అంగీకరించవలెను. ఎంత సాధ్యమైతే అంత తొందరగా ప్రభువు వస్తాడు అని గ్రంథము సూచిస్తుంది. అప్పుడాయన ప్రతి వానికి వాని వాని క్రియలచొప్పున ప్రతిఫలమిస్తాడు (2 కొరింథీ. 5:10). కాబట్టి పౌలు ఇలా వ్రాసినాడు.

**17అయితే ప్రభువు ప్రతివానికి ఏ స్థితి నియమించెనో, దేవుడు ప్రతివానిని ఏ స్తితియందు పిలిచెనో, ఆ స్తితియందే నడుచుకొనవలెను; ఈ ప్రకారమే సంఘములన్నిటిలో నియమించుచున్నాను. 18సున్నతి పొందిన వాడెవడై నను పిలువబడెనా? అతడు సున్నతి పోగొట్టుకొనవలదు; సున్నతి పొందనివాడెవడైనను పిలువబడెనా? సున్నతి పొందవలదు. 19దేవుని ఆజ్ఞలు అనుసరించుటయే ముఖ్యముగాని సున్నతి పొందుట యందు ఏమియు లేదు, సున్నతి పొందకపోవుటయందు ఏమియు లేదు. 20ప్రతివాడు**

**ఏస్థితిలో పిలువబడెనో ఆ స్థితిలోనే యుండవలెను. [21]దాసుడవై యుండగా పిలువబడితివా? చింతపడవద్దు గాని స్వతంత్రుడవ గుటకు శక్తికలిగినయెడల, స్వతంత్రుడవగుట మరి మంచిది. [22]ప్రభువు నందు పిలువబడిన దాసుడు ప్రభువువలన స్వాతంత్ర్యము పొందినవాడు. ఆ ప్రకారమే స్వతంత్రుడైయుండి పిలువబడినవాడు క్రీస్తు దాసుడు. [23]మీరు విలువపెట్టి కొనబడినవారు గనుక మనుష్యులకు దాసులు కాకుడి. [24]సహోదరులారా, ప్రతి మనుష్యుడును ఏస్థితిలో పిలువబడెనో ఆ స్తితిలోనే దేవునితో సహవాసము కలిగియుండవలెను.**

**వచనము 17.** ఈ క్రైస్తవులను నడిపించుటకు ఆయన గుర్తించిన రెండు కారణములద్వారా భర్తలకు, భార్యలకు అతడేమి చెప్పినాడో దానిని అపొస్తలుడు విస్తరించి ఉదహరించినాడు. మొదట, ఒక విశ్వాసి తన మార్పు సమయములో **ప్రభువు ప్రతివానికి ఏస్థితి నియమించెనో**, ఆ సాంఘీక బంధముతో తృప్తి చెందియుండవలెను. రెండు, సాంఘీక నిబద్ధతలలో చిక్కుకొనిన ఒకని మార్పుచెందక ముందటి జీవితమును పూర్తిగా ఎరిగిన **దేవుడు ప్రతివానిని ఏ స్తితియందు పిలిచెనో**, దానిని క్రైస్తవులు అర్థము చేసికొనవలెను. క్రీస్తు ప్రభుత్వమునకు లోబరచుకొనుట సాంఘీక క్రమములో ఒకని స్థానమును రద్దుచేయదు అనునది ఇక్కడ సందేశమైయున్నది. అనవసరమైన వివాధములను తప్పించుకొనవలెనని పౌలు క్రైస్తవులకు సహాయపడుటకు ప్రయత్నించుచున్నాడు. క్రీస్తును హత్తుకొనుటకు పాప జీవితపు పద్ధతినుండి తిరుగవలెను గాని పూర్తి జీవితపు పద్ధతినుండి తిరుగుట కాదని వారు తెలిసికొనవలెనని అతడు కోరుకొంటున్నాడు. "ప్రతివాడు ఏస్థితిలో పిలువబడెనో ఆ స్థితిలోనే యుండవలెను" (7:20) అని ఒకవ్యక్తి ఎలా ఎదురుచూడబడినాడో దానికి వివాహము ఒక మాదిరియైయున్నది.

ఒకనిని తన గత స్థితిలోనే ఉండమను ఆజ్ఞ, బహుశా, ఆత్మవికాసపు అవసరతను రద్దుచేసియుండదు; అయితే వారు నియంత్రించగల విషయములలోనే దేవుడు వారిని లెక్కడుగుతాడని సహోదరులు తెలిసికొనవలెనని పౌలు అనుకొనినాడు. అన్యాయమైన మరియు నీచపరచు పరిస్థితులలో వ్యవహరించుటకు ఏమి అవసరమో దానిని అతడు తన ప్రజలకు ఇచ్చియున్నాడు. వారు ఆయన దృష్టిలో అమూల్యమైన విలువగలవారని ధనవంతులకు, ధనహీనులకు; అధికారులకు, నిస్సహాయు లకు; ఇద్దరికి అతడు నమ్మిక కలిగిస్తున్నాడు. ప్రజలు వారు మార్చుటకు శక్తిలేని విషయములలో గాక, ఏమిచేయగలరో దానికే వారు లెక్క అప్పజెప్పవలెనని అతడు చెప్పుచున్నాడు (2 కొరింథీ. 8:12 చూడండి).

**ఈ ప్రకారమే సంఘములన్నిటిలో నియమించుచున్నాను** అను వ్యాఖ్యానము సంఘమును పాలించుటకు అపొస్తలుడు చేస్తున్న చట్టములకు కొరింథీ క్రైస్తవులలో కొందరు సున్నితముగా ఉన్న లేక ఒకవేళ కొందరు అడ్డగించెడి వారైనా ఇది అర్థము చేసికొనబడుతుంది. అతని సూచనలు వారికొరకు విశేషముగా రూపొందించబడలేదని పౌలు వారికి వివరించినాడు. కొరింథులోనైనా మరెక్కడైనా క్రైస్తవుడుగా జీవించుట సవాలుతో కూడుకొన్నది. వారు సేవిస్తున్న దేవుడు లోకములోని చెడును పూర్తిగా

ఎరిగినవాడై యున్నాడు. ఆ యుగములోని కొందరు క్రైస్తవులు వివాహ ఏర్పాట్లలో వారికివారు చుట్టబడినట్లు కనుగొనబడగా, ఇతరులు భౌతికముగా బానిసలుగా సొంతము చేసికొనబడినారు. వారి సాంఘీక బాధ్యతలు వారు సహించలేనివిగా ఉన్నప్పటికి, వారింకా పాపములు క్షమింపబడిన క్రైస్తవులు మరియు రాబోవు మంచి లోకములో దేవునితో జీవించుటకొరకు నిరీక్షణ కలిగినవారు.

**వచనము 18.** క్రీస్తు మరణము తరువాత మొదటి దశాబ్దములలో, యూదా క్రైస్తవులు చెప్పుకొనదగిన సంఖ్యలో ధర్మశాస్త్ర విషయమై పట్టుదలగలిగియున్నారు. వారిలో అనేకులు అన్యులు క్రైస్తవులు కాకముందు ధర్మశాస్త్రమును హత్తుకొనవలెనని అనుకొనినారు (అపొ. 21:20 చూడండి). మార్పుచెందిన అన్యులు ఎదుర్కొనిన అవశ్యకతలవలన గలతీ పత్రిక వ్రాయుటకు పౌలు ప్రేరేపించబడినాడు. ఈ అంశమునుగూర్చి అతడు తీవ్రముగా కోపపడినాడు, అయితే 1 కొరింథీ. 7:18, 19లో సున్నతినిగూర్చి మాటలాడినప్పుడు పౌలును రేపిన కోపము గలతీ. 5లో లేక ఫిలిప్పీ. 3లో అసలు ప్రదర్శించబడలేదు. కొరింథీ సంఘములో, కనీసము ఈ విషయమువరకు, అలాంటి వివాదము ఏది పేరుపొరినట్లు కనిపించలేదు.[10] అయితే, పౌలు ఈ అంశమును ఎందుకు తీసికొనివచ్చినాడు? వారు పిలువబడిన స్థితిలోనే వివాహితులు, అవివాహితులు కొనసాగవలెనను పౌలుపోరు, సున్నతి పొందినవారు, సున్నతి పొందనివారి విషయములో ఎలా సహకరిస్తుంది (7:12-17)?

యూదులు, అన్యులు ఇద్దరు కలిసియున్న సార్వత్రిక సంఘముకొరకైన అపొస్తలుని పోరాటము, ఎల్లప్పుడు అతని మనస్సులో ఉంటుంది. పౌలుకు మరియు అన్యులు సున్నతి పొందవలెనను కోరికగల యూదా క్రైస్తవులకు మధ్య ఉన్న వత్తిడి అతని నుండి ఎప్పటికి దూరము కాదు. సున్నతి, ఆలోచించదగిన ఉద్రేకము మరియు సాంస్కృతిక జటిలతలు కలిగిన విషయము; అయినా పౌలు దృక్పథమునుండి చూస్తే, దేవునితో ఒకని సంబంధమును నిర్వచించుటలో దానికంత ప్రాముఖ్యత లేదు. సున్నతి విషయములో క్రైస్తవుల ఉదాసీనత, ఒకని వివాహస్థాయికి కలుపబడిన కొక్కెము. వివాహితుడైనా లేక అవివాహితుడైనా, సున్నతి పొందినవాడైనా లేక పొందనివాడైనా ఏస్థితిలో క్రైస్తవుడయిన మార్పు అవసరములేదు. మార్పుచెందిన యూదుడు సున్నతి **పోగొట్టుకొనవలదు**; అన్యుడు **సున్నతి పొందవలదు**. అలాగే మార్పుచెందిన వివాహితుడు తన వివాహమును రద్దుచేసికొనవలసిన పనిలేదు; లేక అవివాహితుడైన క్రైస్తవుడు వివాహము చేసికొనవలసిన అవసరములేదు.

క్రైస్తవుడైన అన్యుడు సున్నతి పొందవలెనని నిర్ణయించుకొనుట కొంతవరకు ఆలోచించతగినది, అయితే, మార్పుచెందిన యూదుడు "సున్నతి పోగొట్టుకొనవలదు" అని పౌలు చెప్పినప్పుడు అతని ఉద్దేశము ఏమిటి? ఒకడు ఎందుకు, ఎలా "సున్నతి పోగొట్టుకొనగలడు"? సున్నతి గురుతులను పోగొట్టుకొనవలెనను కొంతమంది యూదుల కోరిక, క్రీస్తురాబోవుటకు ముందున్న శతాబ్దములలో గ్రీకు సంస్కృతి యూదా పద్ధతులలోనికి చొచ్చుకొని పోతున్నప్పుడు ప్రారంభమైది. యూదా ఆచారములనుండి వేరైన ఇతర అభ్యాసముల మధ్యలో, ధృవీకరింపబడని వాటిని గ్రీకులు అభ్యసించినారు.[11] సున్నతి అను క్రియతో శరీరమును రూపుమాపుట, గ్రీకులకు సంబంధించినంతవరకు

అనాగరికము. భావోద్రేక ములు గల యూదులు, గ్రీకు పద్ధతులను అనుసరించ కోరుకొంటున్నారు, వ్యాయామశాలలో వారి సున్నతిని ప్రదర్శించుటకు నగ్నముగా కనబడుటకు తత్తరపడుతున్నారు. సున్నతి పోగొట్టుకొనుటకు వాడబడిన గ్రీకుమాట (ἐπισπάομαι, *epispaomai*) క్రొత్తనిబంధనలో ఇక్కడ మాత్రమే కనబడుతుంది. దాని సాధారణ అర్థము ఒకనిపైకి దేనినైనా అనుకూలముగా గాని లేక వ్యతిరేకముగా గాని తీసికొని వచ్చుట లేక ఒకనిపై మోపుట.[12] స్వల్ప శస్త్ర చికిత్స విధానమును పిలచుటకు కావలసిన, యూదులద్వారా పొందుపరచబడిన మాటను వారి సున్నతిని మఱుగు పరచుటకు వారు వహించినారు.[13] దానికి విరుద్ధముగా, కొరింథులో మార్పుచెందిన యూదులు వారి సున్నతి గురుతును తీసివేయుటకు అక్షరార్థముగా ప్రయత్నిస్తున్నారు; అపొస్తలుడు బహుశా సూత్రప్రాయముగా మాటలాడుతున్నట్లున్నది. వివాహితుడుగా, అవివాహితుడుగా ఉన్నట్లే, సున్నతికూడ ఏ ఆత్మీయ ఫలితములను కలిగిలేదని అతడు చెబుతున్నాడు.

**వచనము 19. దేవుని ఆజ్ఞలను అనుసరించుటయే ముఖ్యము గాని సున్నతి పొందుటయందు ఏమియు లేదు** అను పౌలు చేసిన ప్రకటన గ్రంథము యొక్క విశేషమైన రూపము. సున్నతి "దేవుని ఆజ్ఞల"లో ఒకటి; అయితే యూదులకు అది పురాతనమైనది మరియు అధికముగా గౌరవింపదగిన ఆజ్ఞలలో ఒకటి (ఆది. 17:9, 10; యెహో. 5:2-5). విశ్వాసము ద్వారా దేవుని విమోచనను తెలియజేయుట కొరకు పాతనిబంధన యొక్క అధికారమునకు ఫిర్యాదు చేయుటకు (రోమా. 4:3-8), సంఘ అభ్యాసములకు సహకరించుటకు (1 కొరింథీ. 9:9), లేక నైతిక అభ్యాసముల యోగ్యతను రుజువుపరచుటకు (గలతీ. 5:14) అపొస్తలుడు సంకోచించలేదు. అదే సమయములో, ఇశ్రాయేలీయుల మతసంబంధ కర్మకాండము యొక్క ఆచార పైఖరులను అన్యులకు అన్వయించ కూడదను అతని పట్టుదలలో పౌలు రాజీపడలేదు.

వివిధ ప్రత్యేకమైన ఆచారములు కలిసియున్న యూదా మతమును ఇక పాటించకూడదను ఒక సమయమును పౌలు బోధలో చూపించినాడని గ్రహణశక్తిగల యూదా క్రైస్తవులు అర్థముచేసికొనినారు. వారు ఎన్నుకొనినట్లుగా ధర్మశాస్త్ర సంబంధమైన ఆచార మూలకములను అభ్యసించుటమా లేక మానటమా అని ఆత్మ సాక్ష్యమును హత్తుకొనినవారు స్పష్టముగా అవగాహన చేసికొనినారు, అయితే వారు యూదామత ఆచారమునకు కట్టుబడియుండవలెనని వాటిని అన్య విశ్వాసులపై మోపలేదు. ఆచారముల అర్థములో, "క్రీస్తు ధర్మశాస్త్రమునకు సమాప్తియైయున్నాడు" (రోమా. 10:4). క్రైస్తవ సందేశముయొక్క సూచనను తిరస్కరించిన యూదులు, "వారందరును ధర్మశాస్త్రమందు ఆసక్తిగలవారు" (అపొ. 21:20) మరియు వారు క్రైస్తవులయిన తరువాత కూడ పరిసయ్యుల వాదమునకు అంటిపెట్టుకొని యున్నారు (అపొ. 15:5), పౌలును అనుసరించువారికి బద్ధశత్రువులైనారు మరియు అతని బోధలకు ముగింపు పలుకవలెననుకొనినారు. అయితే ఒకడు దేవునియెదుట నిలువబడినప్పుడు సున్నతివలన ఏ ఫలితము ఉండదని పౌలుకు అర్థమయినది. ఒకని వివాహ స్థితివలెనే ఇదికూడ సంబంధములేనిది. తన వివాహ విషయములో గాని లేక ఆచార గుర్తింపునకు సంబంధించి గాని తన స్థితిని మార్చుకొనుటకు క్రైస్తవుడు

బలవంత పెట్టబడలేదు.

**వచనము 20.** సున్నతిపై అతని పరిశీలనల ముగింపులో, **ప్రతివాడు ఏ స్థితిలో పిలువబడెనో ఆ స్థితిలోనే యుండవలెను** అని పౌలు చెప్పినాడు. ఈ ఆలోచన సాంఘీక మరియు వివాహ స్థితికి సమానముగా వర్తిస్తుంది. 24వ వచనములో అపొస్తలుడు ఈ హెచ్చరికను తిరిగి చెప్పినాడు. సున్నతి మరియు బానిసత్వము అను అంశములు బ్రహ్మచారిగా ఉండుట లేక వివాహము చేసికొనుటను గూర్చిన ప్రశ్నలకు పౌలు స్పందనను ఉదహరించి దానికి సహకారముగా ఉన్నవి.

**వచనము 21.** ఒక క్రైస్తవుడు తను మార్పుచెందిన సమయములో వివాహ విషయములో ఏ స్థితిలో ఉన్న దానిని కొనసాగించవలెనను అతని హెచ్చరికకు ఆధారముగా సున్నతి మరియు బానిసత్వము రెండింటిని గూర్చి పౌలు చెప్పుకొనినాడు. అయినా, వివాహమునకు గాని లేక ఆచార స్థాయికి గాని బానిసత్వము పూర్తిగా పోల్చబడదని అతడు గ్రహించినాడు. **స్వతంత్రుడవగుటకు శక్తి కలిగినయెడల, స్వతంత్రుడవగుట మరి మంచిది** అని అతడు జతచేసినాడు.[14] కాబట్టి, వివాహితుడు/అవివాహితుడు, సున్నతి పొందినవాడు/సున్నతి పొందనివాడు, అను అతని చర్చకు అపొస్తలుడు బానిసలకు ఇచ్చిన హెచ్చరిక కచ్చితముగా సమాంతరము కాదు. మొదటి రెండు వర్గములకు సంబంధించి, వారు పిలువబడిన స్థితిలోనే తన సహోదర సహోదరీలు ఉండవలెనని చెప్పినాడు; అయితే బానిసకొరకైన అతని ఆజ్ఞను మృదువుగా చెప్పినాడు. **చింతపడవద్దు** గాని, అని అతడు వ్రాసినాడు, దానర్థము, "నీకు చేదు కలిగించు బానిసత్వపు స్థితిలోనే నీవు ఉండవద్దు. ఆత్మ న్యూనతలో నిన్ను నీవు మెత్తబరచు కొనవద్దు."

బానిసలకొరకైన పౌలు ఆజ్ఞలు వివాహితులకు సంబంధించినంతవరకు సమాంతరము చేయబడినవి, ఇది పరిహాసముగా ధ్వనిస్తుంది. గ్రీకు రోమా ప్రపంచములో బానిసలు వివాహము చేసికొనుటకు అనుమతించబడలేదు. బానిసల దేహములను వినియోగపరచుట లేక దుర్వినియోగము చేయుట వారి యజమానుల నిర్ణయముపై ఆధారపడి ఉన్నది. Cato, రోమా వ్యవసాయధారుడైన మర్యాదస్తుడు, క్రింది సలహాను ఇచ్చినాడు: "ఉడిగి పోయిన ఎద్దులను, లోపము ఉన్న పశువులను, లోపముగల గొఱ్ఱెలను, నూలు, తోళ్ళు, పాతబళ్ళు, పాత వస్తువులు, ముసలి బానిసలు, అనారోగ్యము గల బానిసలు, మరియు ఏమైతే అనావశ్యమైనవో వాటిని అమ్మండి."[15] Cato అంచనాలో, బానిసలమీద సానుభూతి సున్నితత్వమునకు ఆపాదించబడినది. ముసలి బానిసను లేక ముసలి ఎద్దును ఉంచుకొనుట దరిద్ర వ్యాపార నిర్ణయమౌతుంది. సమాజము బానిసలను అధికార సంబంధముగా తక్కువైన రకమైన మానవులుగా చూస్తుంది. క్రీస్తునందు, ఒకడు దాసుడైనా స్వతంత్రుడైనా, సున్నతి పొందినా పొందకపోయినా, వివాహితుడైనా అవివాహితుడైనా ఏ వ్యత్యాసము లేదు.

**వచనము 22.** కొరింథీ సంఘములో బానిసలు మరియు యూదులు ఇద్దరు బాగా ప్రాతినిధ్యము వహించుటవలన, క్రైస్తవులు లోక సంభవము లను బాహ్యముగా అంగీకరించు పద్ధతిని వివరించుటకు బహుశా పౌలు సున్నతి మరియు బానిసత్వమును వాడి ఉంటాడు. ఒకని నిరీక్షణ మరియు దేవునితో ప్రియమైన స్థితి

బాహ్యముగా కాక ఇతర మార్గములలో నిర్వచించబడినప్పుడు వెలుపటి స్థితి పూర్తిగా సహింపదగినది. ఆచారముల స్థితి సున్నతిద్వారా గుర్తింపబడుట కంటె బానిసత్వము ద్వారా గుర్తింపబడినప్పుడు విషయమును వివరించుట తేలికైనది. బానిసత్వ నియమము గ్రీకు రోమా సమాజములో స్థిరముగా స్థాపించబడినది. దానిలో చిక్కుకొనినవారు, క్రైస్తవ బానిస, **ప్రభువువలన స్వాతంత్ర్యము పొందినవాడు**, అలాగే స్వతంత్రుడు **క్రీస్తు దాసుడు** అని మాత్రమే అపొస్తలుడు చెప్పగలిగినాడు. ఈ ఆలోచన భూసంబంధ జీవితమును తేలికచేయలేదు, అయితే ప్రస్తుత శ్రమలు తీర్పు మరియు నిత్యత్వము యొక్క పరిధిలో చూడబడినవి.

**వచనము 23.** దాసుడు గాని స్వతంత్రుడు గాని మనుష్యులందరికి ఆయన దయచేసిన స్థితి, క్రీసుయొక్క సార్వత్రిక సమ్మతియైతే, అది అంత స్పష్టముగా లేదు, పౌలు మరి స్పష్టముగా ఉన్నాడు. దాసుడైనా, స్వతంత్రుడైనా క్రైస్తవులందరు క్రీస్తు సిలువపై మరణించినప్పుడు, **విలువపెట్టి కొనబడినవారు.** విశ్వ కొల పరిమాణము పై క్రీస్తును ఒప్పుకొనుట గొప్ప సమాంతరముగా పని చేసినది. కొన్ని సందర్భములలో, దాసుడు తన వ్యతిరేక స్వతంత్రునికన్న ఆర్థికస్థితిలో ఎక్కువ భద్రత కలిగియున్నాడు;[16] మానవ చట్టముయొక్క న్యాయ దృక్పథమునుండి లేక శరీర కోరికలయొక్క ఆత్మీయ దృక్పథమునుండి బానిసత్వమును ఆలోచించినప్పుడు మనుష్యులకు దాసులు కాకుడి అని అపొస్తలుడు సలహా ఇచ్చినాడు. దాసులుగా వారి స్థితిని మార్చుకొన జాలనివారు జీవితములో వారి గమ్యమును గూర్చి దుఃఖించుటకు ఏమి ఉండదు. ఆలాగు చేయుట లోక విలువల ద్వారా చెరపట్టబడుటతో సమానము. లోక విలువల ద్వారా చెరపట్టబడుట ద్వారా, **మనుష్యులకు దాసులు కాకుడి** అని పౌలు వారిని వేడుకొనినాడు. దేవుడు దాసుని మరియు స్వతంత్రుని ఇద్దరిని తన కొరకు కొన్నాడని వారు తెలిసికొనుటకు ఇది సరిపోతుంది.

**వచనము 24**. 7:20లో చెప్పిన ఉద్దేశమును తిరిగి చెప్పుట ద్వారా అపొస్తలుడు తన బోధను సంక్షేపించినాడు. **ఏ స్థితిలో పిలువబడునో ఆ స్థితిలోనే దేవునితో సహవాసము కలిగియుండవలెను** అనుమాట వివాహ వ్యవస్థను దానిలో చెప్పబడిన ఒప్పందములను క్రైస్తవుడు గౌరవించవ లెనని సూచిస్తున్నది. క్రైస్తవుడుగా ఉండుటకు కుటుంబ పరిధిలో ఏ మార్పులు అవసరము లేదు. అంతకంటె, క్రైస్తవ్యము గృహములను మరి స్థిరముగా చేస్తుంది.

## కొరింథులో పెండ్లికానివారికి మార్గదర్శకములు (7:25-40)

పౌలుకు కొరింథీయులు వ్రాసిన పత్రిక ఇంతకు ముందున్న అన్యులు తమ జీవితములలోనికి క్రైస్తవ సూత్రములను జీర్ణము చేసికొంటుండగా వారెదుర్కొనిన హింసకు సాక్ష్యమైయున్నది. గ్రీకు లోకములో, నీతి, గృహములు, తలిదండ్రుల పోషణ మరియు వివాహబంధము మార్పుచెందు దశలో ఉన్నవి. జారత్వము, గర్భస్రావము, పిల్లలు మరణించునట్లు బహిర్గతము చేయుట, విడాకులు, కఠిక దరిద్రము మరియు బానిసత్వము కుటుంబములను ప్రత్యక్షముగా బాధించు విషయములైయున్నవి.

క్రైస్తవుడగుటకు ప్రవర్తనలో మార్పు అవసరమై యున్నది, అయితే ఎంత? ఒకడు ఎక్కడ ప్రారంభించవలెను?

సూచనకొరకు ప్రభువునుండి ప్రత్యక్ష ప్రకటన పౌలు పొందినప్పుడు, అతడు దానిని ఉపయోగించినాడు (7:10); అతడుపయోగించనప్పుడు, అతడు పరిశుద్ధాత్మ నడిపింపుపై ఆనుకొనినాడు మరియు ప్రస్తుత పరిస్థితికి అన్వయించదగిన తాజా సూచనను ఇచ్చినాడు. కొన్ని సూత్రములను ఇచ్చుటద్వారా అన్యుల ఆలోచన మరియు అభ్యాసముతో అపొస్తలుడు ప్రత్యక్షముగా వ్యవహరించినాడు. వారి వివాహస్థితికి సంబంధించి, క్రైస్తవులు వారున్నట్లుగానే ఉండిపోవలెను (7:20). వివాహమైన జంట లైంగిక సంబంధమునుండి వారికి వారు విడివిడిగా ఉండకూడదు. ఒక క్రైస్తవుడు అవిశ్వాసిని వివాహమాడినప్పుడు, క్రైస్తవుడు ఆ వివాహమును కొనసాగించవలెను.

అపొస్తలుడు తరువాత తన శ్రద్ధను పెండ్లికాని వారిపైపు త్రిప్పినాడు. “నీవు చేయవలెను,” “నీవు చేయకూడదు” అను పది ఆజ్ఞల మాదిరి ఆజ్ఞలను విడుదల చేయుట అతని ఉద్దేశము కాదు. దానికి బదులు, 7:26లో అతడు సలహా ఇచ్చినాడు మరియు 7:28లో మార్పు కొరకు అనుమతించినాడు.

కొరింథీయులద్వారా అతనికి అందిన ప్రశ్నలకు పౌలు జవాబిచ్చుచుండగా, వివాహములో విడిపోయి ఉండుటకంటె, లైంగిక సంపర్కము దేవుని అంతగా సంతోషపరచదు అను వాదమును అతడు ఒప్పుకొనలేదు మరియు వివాహమైన స్థితిలో క్రీస్తు ద్వారా పిలువబడిన అతడు, ఆమె వివాహసంబంధములో నిలిచియుండవలెనని ప్రతి క్రైస్తవునికి సలహా ఇచ్చినాడు. తరువాత భాగములో ఆ ఆలోచనపై అతడు వివరణ ఇచ్చినాడు.

## మీరు ఉన్న స్థితిలోనే నిలిచిఉండండి (7:25-31)

**25కన్యకల విషయమై, ప్రభువుయొక్క ఆజ్ఞ నేను పొందలేదు గాని**
**నమ్మకమైనవాడనై యుండుటకు ప్రభువు వలన కనికరము పొందినవాడనై నా**
**తాత్పర్యము చెప్పు చున్నాను. 26ఇప్పటి ఇబ్బందినిబట్టి పురుషుడు తానున్న స్థితిలోనే**
**యుండుట మేలని తలంచుచున్నాను. 27భార్యకు బద్ధుడవై యుంటివా? విడుదల**
**కోరవద్దు. భార్యలేక విడిగానుంటివా? వివాహము కోరవద్దు. 28అయినను నీవు**
**పెండ్లిచేసికొనినను పాపము లేదు, కన్యక పెండ్లిచేసి కొనినను ఆమెకు పాపము లేదు;**
**అయితే అట్టివారికి శరీరసంబంధమైన శ్రమలు కలుగును; అవి మీకు కలుగ కుండ**
**29సహోదరులారా, నేను చెప్పునదే మనగా, కాలము సంకుచితమై యున్నది గనుక**
**ఇకమీదట భార్యలు కలిగినవారు భార్యలు లేనట్టును 30ఏడ్చువారు ఏడ్వనట్టును**
**సంతోషపడువారు సంతోష పడనట్టును కొనువారు తాము కొనినది తమది కానట్టును**
**31ఈ లోకము అనుభవించువారు అమితముగా అనుభవింప నట్టును ఉండవలెను;**
**ఏలయనగా ఈ లోకపు నటన గతించుచున్నది.**

**వచనము 25. విషయమై** (περὶ δὲ, *peri de*) అను మాట కొరింథులోని క్రైస్తవుల ద్వారా వేయబడిన ప్రశ్నకు సాధారణముగా పౌలు స్పందనను పరిచయము చేస్తుంది (7:1; 8:1; 12:1; 16:1), అయితే ఈ విషయములో వత్తిపలికిన దానిని మార్చుటకు మాటలు కేవలము శ్రద్ధను కోరుతాయి. సంఘమునుండి వేయబడిన ప్రశ్న ఒక భాగముకన్న ఎక్కువ కలిగియుండవచ్చును, అయితే సాధారణ సంబంధము ఒకే విధముగా ఉన్నది: లైంగిక సంబంధము మరియు వివాహముపై అంగీకరింపబడిన సాధారణ ఉద్దేశములను క్రైస్తవుడైనందువలన తిరస్కరించవచ్చునా? 7:17లో అతడు ప్రారంభించిన ఉద్దేశమును మనస్సులో ఉంచుకొని పౌలు జవాబిచ్చినాడు: "పురుషుడు తానున్న స్థితిలోనే యుండుట మేలు" (7:26).

గ్రీకు-రోమా ప్రపంచములో, "కన్యక," ఇప్పటి మన కాలములోవలె, పురుషునితో ఎప్పుడు లైంగిక సంబంధము పెట్టుకొనని యౌవనస్థురాలైన స్త్రీకి సాధారణ సూచనగా ఉన్నది. పురుషాధిక్య సంస్కృతుల కొరకైన వ్యతిరేక సూచనలు మన ప్రస్తుత అధ్యయనపు పరిధిలో లేవు. జీవ సంబంధమైన మరియు సాంస్కృతిక విషయములు త్వరగా పైకి కనిపిస్తాయి.

మరియకు దేవదూత కనిపించినప్పుడు, ఆమె "కన్యక"గా గుర్తింపబడినది (లూకా 1:27). వ్యతిరేకముగా యోసేపుకు సరియైన ప్రకటన ఏది చేయబడలేదు (మత్తయి 1:20-25 చూడండి). గ్రీకు పురాణములు ముగ్గురు కన్యకలైన దేవతలను కలిగియున్నవి, అర్తెమి, అథెన మరియు హేస్టియ. గ్రీకు సర్వదేవతాగణములో సరియైన కన్యక దేవత లేదు. విషయమును ముగింపులేకుండ ఉదహరించవచ్చును. అప్పుడప్పుడు కన్యకలు అను మాట పురుషులు స్త్రీలను కలిగియున్నది (ప్రకటన 14:4; KJV); 7:25లో "కన్యకలను గూర్చి" పౌలు వ్రాసినప్పుడు, ఆయన పెండ్లికానివారిని, లైంగికముగా చురుకుగా లేని స్త్రీలను సూచిస్తున్నాడు (7:28, 36).[17]

కన్యకలను గూర్చి పౌలు సంబంధము వేరుగాలేదు; అది వివాహ సందర్భములో ఉన్నది. క్రైస్తవ వివాహముయొక్క మర్యాదకు సంబంధించి అతడు పురుషులకు స్త్రీలకు ఉపదేశిస్తున్నాడు.

పెండ్లియైన వారికొరకు, మొదట ప్రభువునుండి వినినవారి ద్వారా అతనికి అందించబడిన సంబంధిత బోధను పౌలు పొందినాడు (7:10). వివాహము కొరకు ఆలోచిస్తున్న యౌవన పురుషులు స్త్రీల కొరకు అతనికి సరైన **ప్రభువుయొక్క ఆజ్ఞ** లేదు, అయితే అపొస్తలుడుగా అతని అధికారము అదనపు బయలుపాటును అతడు ఇచ్చునట్లు చేసినది. **నా తాత్పర్యము చెప్పుచున్నాను** అని అపొస్తలుడు జత చేసినప్పుడు, తన ఆజ్ఞను పట్టించుకొనకుండుటకు అనుమతినివ్వలేదు. రెండు సూత్రముల కొరకు అతడు దైవిక అధికారమును చెప్పుకొనినాడు: (1) దేవుడు వివాహ జంట మధ్య వివాహమును మరియు లైంగిక సంబంధమును అంగీకరించినాడు, మరియు (2) వివాహము జీవితకాలము కాపాడబడ వలసినది. దానికవతల, **నమ్మకమైనవాడనై యుండుటకు ప్రభువువలన కనికరము పొందినవాడనై** (7:40) అని అపొస్తలుడు ఉపదేశించినాడు.

**వచనము 26.** సాధారణముగా వివాహమును గూర్చి పౌలు చెప్పినది, వివాహము

చేసికొనవలెనని తలంచువారికి సమాన శక్తితో ఉపయోగించబడుతుంది. **ఇప్పటి ఇబ్బందినిబట్టి**, వివాహము కానివాడు **తానున్న స్థితిలోనే ఉండుట** తెలివైన పనని అపొస్తలుడు సమర్థించినాడు. కొరింథీయులను ఇబ్బందిపెడుతున్న, "ఇప్పటి ఇబ్బంది" ఏమిటో అపొస్తలుడు చెప్పలేదు. లోపలనుండి శ్రమ బయటనుండి వ్యతిరేకత కొరింథీయులకు స్వంత రుజువైయున్నవి. సాగదీయవలసిన పనిలేదు.

**వచనము 27.** విశ్వాసులు వారు పిలువబడినప్పుడు ఏ స్థితిలో ఉన్నారో ఆ స్థితిలోనే ఉంటే బాగుంటుందను అతని సాధారణ విషయమునకు పెండ్లికానివారికిచ్చిన పౌలు హెచ్చరికలు తగినట్లున్నవి. వివాహము తరువాత పురుషుడైనా, స్త్రీయైనా క్రైస్తవుడయితే వివాహ బంధములో నిలిచి ఉండాలి మరియు భార్యనుండి లేక భర్తనుండి **విడుదల కోరవద్దు. భార్యనుండి విడుదల పొందిన** విశ్వాసులు, ఇంతకుముందు ఎప్పుడు పెండ్లిచేసికొననివారు, భార్య చనిపోయి భార్యను కోల్పోయిన వారు, మరియు విడాకులు తీసికొనినవారిలో చేరి ఉంటారు. "ఇప్పటి ఇబ్బందినిబట్టి," వివాహము చేసికొనకపోతే వారంతా తెలివిగలవారై యుంటారు. పురుషులు సాధారణముగా వివాహమునకు ముందుంటారు, అయితే అపొస్తలుడు పురుషులకు చెప్పినది ఇద్దరికి సమానముగా ఉపయోగపడుతుంది.

**వచనము 28.** పౌలు "ఉద్దేశము"లో (7:25) అధికారము యొక్క స్థాయి అతడు ముందుకు కదులుతుండగా స్పష్టము చేయబడినది; అది ఆజ్ఞ కాదు. ప్రభువు అతనిని విశ్వాసపాత్రునిగా లెక్కించినప్పటికి, అతని సిఫారసులను అనుసరించుటకు కొందరు ఒప్పుకొనరను సాధ్యతను పౌలు అంగీకరించినాడు. పౌలు సలహాను తిరస్కరించి వివాహము చేసికొనుటకు నిర్ణయించు కొనినవారికి, **పాపము లేదు** అని అపొస్తలుడు వ్రాసినాడు. అలాంటి నిర్ణయము ద్వారా, అతని స్వంత అపొస్తలత్వపు అధికారమునకు గాని లేక లేఖనముల అధికారమునకు గాని రాజీ కుదురుతుందని అతడు అనుకొనలేదు. వారి అనిశ్చయమైన పరిస్థితి ద్వారా వారిని నడిపించుటకు పౌలు తన చదువరులకు తెలివిగల తీర్పునిచ్చినాడు, అయితే అతడు చివరి నిర్ణయమును ప్రతివ్యక్తికి వదిలివేసినాడు. అతడింకా తన సలహాపై దృఢముగా నిలువబడినాడు. ఈ విషయములో, వారి స్వంత మనస్సాక్షులు చెప్పుదానిని అనుసరించుటకు క్రైస్తవులు స్వేచ్ఛాపరులై యుండగా, వివాహము చేసికొనినవారికి ఈ జీవితములో **శరీర సంబంధమైన శ్రమలు కలుగును** అని పౌలు నమ్మకము కలిగియున్నాడు. **అవి మీకు కలుగకుండవలెనని కోరుచున్నాను** అని పౌలు తన చదువరులకు తిరిగి నమ్మిక కలిగించినాడు. పౌలు వివాహమును జీవితము యొక్క పరిశుద్ధమైన మార్గముగా మెచ్చుకొనినాడు, అయితే అదే సమయములో "ఇప్పటి ఇబ్బందినిబట్టి" వివాహము చేసికొనవద్దని పౌలు క్రైస్తవులకు సిఫారసు చేసినాడు. ఇతర వ్యక్తితో ప్రేమలో పడుట ద్వారా, ఒకడు ప్రభువునుండి తిరిగిపోవుటకు ఎక్కువ హాని పొందదగిన వత్తిడిలకు గురౌతాడని అతడు కారణమును చెప్పినాడు. (7:32-35 వ్యాఖ్యానములను చూడండి.)

**వచనము 29. కాలము సంకుచితమైయున్నది గనుక ఇకమీదట భార్యలు కలిగినవారు భార్యలు లేనట్టును** ఉండవలెనని పౌలు చెప్పినాడు. ఈ వచనము యొక్క

మొదటి భాగము ప్రస్తుత యుగము యొక్క అంతము త్వరలో సంభవిస్తుందని అపొస్తలుడు ఎదురుచూస్తున్నట్లు సూచించ వచ్చును. ప్రభువు తిరిగివచ్చు దినము తనకు తెలుసని పౌలు చెప్పుకొనలేదని స్పష్టముగా తెలుస్తుంది అలాగే క్రీస్తు తన స్వంత జీవితకాలములో గాని లేక అతని చదువరుల జీవితకాలములో గాని కనిపిస్తాడని ఆయన బోధించలేదు. క్రీస్తు ప్రత్యక్షతకొరకు సిద్ధపడుట, ఆయన పలానప్పుడు వస్తాడని ప్రకటించటముతో సమానముకాదు. ఆయన ప్రత్యక్షమవుతాడని ఎదురుచూస్తు జీవించటము అతని కొరకు సిద్ధపడటమే అవుతుంది. ఈ సహోదరులకు కాలము సంకుచితమై యున్నదని పౌలుకు తెలుసు,[18] అయితే పౌలు కొరింథులో సువార్త ప్రకటించుట దగ్గరనుండి శతాబ్దములు గడచిపోయినవి.

వారి జీవిత కాలములోనే ప్రధానదూత శబ్దముతోను దేవుని బూరతోను (1 థెస్స. 4:15, 16) ప్రభువు వస్తాడను ఉద్దేశముతో ఆదిమ క్రైస్తవులు జీవించినారు. పౌలు, యాకోబు, మరియు పేతురు తప్పుగా అర్థము చేసికొనినారా? అపొస్తలుల బోధ ప్రభువు అనుకొనని సమయములో కనిపిస్తాడని చెబుతుంది, అయితే అపొస్తలులు సమయమును ఏర్పాటు చేయలేదు. ప్రభువు రాకడకొరకు ఎదురు చూచుట, విశ్వాసము, దయ, మరియు నీతి గల జీవితములకొరకు ఈ లోకమును శ్రేష్ఠమైన స్థలముగా చేయుటకు సత్క్రియల కొరకు పిలుస్తుంది. ప్రభువు దినము సమీపముగా ఉండుటవలన, క్రైస్తవులు ప్రపంచముపై వారింతకుముందు ఎరుగనటువంటి దృక్పథము కలిగియుండవలెను.

ప్రతి నిమిషము “భార్యలు కలిగినవారు భార్యలు లేనట్టును” అను సమయమునకు దగ్గరగా తీసికొనిరాబడుతుంది. పెండ్లికానివారికి పౌలు ఇచ్చిన సలహాలో కొరింథీయులు ఏ కఠినత్వమునైనా చదివినట్లయితే, ఈ లోకపు నటన గతించిపోతుందని వారు గుర్తించినప్పుడు వారు మెత్తబడతారు. ప్రభువు రాబోతున్నాడని ఎరుగుట, వారు ఆలోచించు మరియు జీవించు పద్ధతిపై అభ్యాస పూర్వక ప్రభావమును కనబరుస్తుంది. వారికి కాలము కొద్దిగా ఉందని వారు అనుకొంటున్నారు; క్రైస్తవులపై అదెప్పుడు కొద్దిగానే ఉంటుంది. కొంతమంది కొరింథీయులు ఈ జీవిత విషయములలో మునిగి పోయినారు, అయితే పౌలు వారి శ్రద్ధను పరలోకముపైపు త్రిప్పినాడు. అన్యులకు అపొస్తలుడుగా, ప్రభువు ప్రత్యక్షతను ఎదురుచూచు ఒకేఒక మార్గము, ఆయన త్వరగా రావలెనని ఎదురుచూడటమే. Richard E. Oster, Jr., ఇలా చెప్పినాడు, “కనిపించని లోకము యొక్క వాస్తవములు మరియు విలువలపై విశ్వాసుల నిజమైన ఆత్మ ఆవరించుకొన్నది, ఎందుకనగా ఆ లోకము మాత్రమే నిత్యమైనదవుటవలన మరియు ఆ లోకములో మర్త్యమైనది జీవముచేత మ్రింగివేయబడినదని”[19] (2 కొరింథీ. 5:4).

**వచనము 30.** దేవుని ఎరుగుటకు మరియు రక్షకుని రాకడకొరకు ఎదురుచూచుటకు కొరింథీ విశ్వాసులు కొంతమట్టుకు తిరిగియున్నారు, వివాహము మరియు ఇతర లోకసంబంధ విషయములన్నిటిపై వారి దృక్పథమును క్రమపరచుకొనవలసియున్నది. అపొస్తలుడు తప్పించుకొను మనస్తత్వమును ఆజ్ఞాపించుటలేదు, ప్రభువు వచ్చువరకు నాలుగు గోడలమధ్య కూర్చొని కొన్ని పాటలు పాడుకొనవలెనని సహోదరులకు ఆజ్ఞాపించుటలేదు. జీవముండగానే, దేవుని ప్రజలు **దుఖించవలెను**,

**సంతోషించవలెను, కొనవలెను** మరియు **అనుభవించ వలెను;** అయితే దైనందిన జీవితపు లోక విషయములు క్రొత్త ఉద్దేశములను కలిగిస్తాయి. దేవుడు లోకమును ఉన్నత స్థితికి నడిపిస్తున్నాడని క్రైస్తవులు గుర్తించినారు. ఆ సమయమువరకు, లోకములోని జీవితము, కొరింథులోని క్రైస్తవులకు జరిగినట్లు కష్టతరముగా ఉండవచ్చును. అపొస్తలుడు ముందుగా చూచినట్లు, కుటుంబ జీవితముపై మరకల దృశ్యములో, క్రైస్తవులు తప్పించుకొనవలసిన క్లిష్ట సమస్య వివాహమని అతడు తన తీర్పును ఇచ్చినాడు. పాతనిబంధనలోని ప్రవక్తల హెచ్చరికలలోవలె పౌలు మాటలు ఒకవిధమైన అదే అత్యవసరతను ప్రతిబింబిస్తున్నాయి. ప్రభువు దినము వారిపై ఉన్నది.

**వచనము 31. ఈ లోకమును అనుభవించువారు అమితముగా అనుభవిపనట్టును ఉండవలెను; ఏలయనగా ఈ లోకపు నటన గతించుచున్నది** అని పౌలు ఇంకా చెప్పినాడు. కొరింథులోని విశ్వాసులైన పెండ్లికానివారు వివాహ సలహాలను సంపూర్తి చేస్తుండగా, పౌలు వారికి భౌతికలోకముయొక్క మార్పుచెందు స్వభావమును గుర్తుచేసినాడు. అపొస్తలుడు ఎన్నుకొనిన గ్రీకు మాట (παράγει, *paragei*) యొక్క కాలము పని జరుగుటలో చురుకుదనమును సూచిస్తుంది. ఆలోచన చివరకు లోకము ముగిసిపోతుందని కాదు, అయితే జరుగు క్రమము ఇంతకుముందే ప్రారంభమయినది. పాపము మరియు దేవునికి ఎదురు తిరుగుట గాలి బుడగలోనికి గాలిని బలముగా ఊదినట్లే. వత్తిడిని పెంచు మానవ పాపముకొరకు మరణించుటకు దేవుడు పంపిన రక్షకుని హత్తుకొనుటకు చాలామంది తిరస్కరిస్తున్నారు; బద్దలయిపోవు విషయము భవిష్యత్తులో ఎక్కడో లేదు అన్నట్లు కనిపిస్తుంది. ఈ క్రైస్తవులు చుట్టు చూచుటద్వారా "ఈ లోకపు నటన గతించిపోవుచున్నది" అని తేటతెల్లమవుతుంది. యోహాను తన చదువరులకు అలాంటి హెచ్చరికనే ఇచ్చినప్పుడు అదే క్రియా పదము అదే కాలమును సూచించు పదము ఎన్నుకొనినాడు: "లోకమును దాని ఆశయు గతించిపోవుచున్నవి గాని, దేవుని చిత్తమును జరిగించువాడు నిరంతరమును నిలుచును" (1 యోహాను 2:17).

## "నిన్ను నీవు ప్రభువుకు సమర్పించుకొనుము" (7:32-35)

**32మీరు చింతలేనివారై యుండవలెనని కోరుచున్నాను. పెండ్లికాని వాడు ప్రభువును ఏలాగు సంతోషపెట్టగలనని ప్రభువు విషయమైన కార్యములను గూర్చి చింతించుచున్నాడు. 33పెండ్లియైన వాడు భార్యను ఏలాగు సంతోషపెట్టగలనని లోకవిషయమైన వాటినిగూర్చి చింతించు చున్నాడు. 34అటువలెనే పెండ్లికాని స్త్రీయు కన్యకయు తాము శరీరమందును ఆత్మయందును పవిత్రురాండ్రయి యుండుటకు ప్రభువు విషయమైన కార్యములను గూర్చి చింతించుదురు గాని పెండ్లియైనది భర్తను ఏలాగు సంతోషపెట్టగలనని లోకవిషయమైన వాటినిగూర్చి చింతించుచున్నది. 35మీకు ఉరియొడ్డవలెనని కాదు గాని మీరు యోగ్య ప్రవర్తనులై, తొందరేమియు లేక ప్రభువు సన్నిధానవర్తనులై యుండవలె నని ఇది మీ ప్రయోజనము నిమిత్తమే చెప్పుచున్నాను.**

**వచనము 32.** సాధ్యమైనంతవరకు తన చదువరులకు చింతలేకుండ చూడవలెనని పౌలు కోరుకొనినాడు. "ఇప్పటి ఇబ్బందినిబట్టి" (7:26) అనునది వివాహము చేసికొనినవారిని బాధలు అనుభవించేలా చేయవచ్చును; అలాగే అది వారి ప్రియమైన వారినికూడ బాధలు అనుభవిచేలా చేయవచ్చును. పెండ్లిచేసికొననివాడు దేవుని ఎలా సంతోషపరచ వలెనా అని చూస్తాడు ఎందుకంటె అతడు కుటుంబ బాధ్యతలనుండి స్వతంత్రుడు. భార్య భర్తలు ఒకరిపట్ల ఒకరు కలిగియుండ వలసిన సాధారణ భద్రతకంటె కొరింథీ క్రైస్తవుల అమితమైన పరిస్థితులు జటిలమైయున్నవని అపొస్తలుడు సమర్థించినాడు. పెండ్లికానివారు అవివాహితులుగానే ఉండవలెనని సిఫారసు చేయుటకు అతని కారణము **మీరు చింతలేనివారై యుండవలెనని కోరుచున్నాను**. భార్యా భర్తలు ఒకరిపట్ల ఒకరు శ్రద్ధ కలిగియుండుట సాధారణము మరియు వారిహక్కు. భార్య లేక భర్తయొక్క జీవితము అపాయములో పడినప్పుడు, లేక భాగస్వామి ఖైదులోపెట్టబడి హింసింపబడినప్పుడు, అలాంటి శ్రమనుండి భార్యను భర్తను కాపాడుకొనుటకొరకు క్రీస్తును తిరస్కరించు శోధన ముంచెత్తుతుంది.

కొన్ని మతగుంపులలో, మతగురువులు కొన్ని కారణములనుబట్టి అవివాహితులుగా మిగిలిపోతారు దానిని పౌలు కొరింథీయులకు వ్రాసిన ఈ పత్రికలో అంగీకరించుటకు ఒప్పుకొనలేదు. అవివాహితుడు కుటుంబ కలతలులేకుండ తన శక్తిని పరిచర్యకొరకు వినియోగించ వచ్చుననునది ఒక ఉద్దేశము. రెండవది, కొందరు లైంగిక సంబంధము సహజముగా దురాశా పూరితమైనది కాబట్టి అది పాప భరితమైనదని నమ్ముతారు. ఈ రెండింటిలో దేనిని పౌలు సమర్థించలేదు. బ్రహ్మచర్యము మంచిదనువారు 7:32ను మొదటి వాదనను బలపరచుటకు వాడతారు, అయితే వృత్తిరీత్యా మతగురువులు పౌలు భాషలో ఎక్కడా సూచించబడలేదు. అతడు చూపించిన సలహ్ కొరింథులోని క్రైస్తవులందరి కొరకైనది. ఇంకా, సంఘమును భయపెడుతున్న అసాధారణ కష్టము యొక్క ఆలోచనలో ఇవ్వబడినది.

**వచనము 33.** పౌలు రచనలలో, "లోకము" (κόσμος, *kosmos*) తరచు ప్రస్తుత యుగములో దుష్టశక్తులను సూచిస్తుంది (ఎఫెసీ. 2:2 చూడండి). యోహాను క్రీస్తును వ్యతిరేకించు ప్రతిదానికి "లోకము" అను మాటను తరచుగా వాడినాడు (యోహాను 8:23 చూడండి). అతి సాధారణముగా "లోకము" దానిలో నివసించు ప్రజలను సూచిస్తుంది; అయితే పౌలు **పెండ్లియైనవాడు భార్యను ఏలాగు సంతోషపెట్టగలనని లోకవిషయమైన వాటిని గూర్చి చింతించుచున్నాడు** అని వ్రాసినప్పుడు, అతడు ఒకని భాగస్వామిని అతని/ఆమె కుటుంబమును ఉద్దేశించినాడు. "లోక విషయమైన వాటినిగూర్చి," అనునది రెండవ శతాబ్ధపు తొలినాళ్ళలో స్తోయిక్తత్వవేత్తయైన ఎపిక్టేటస్ (Stoic philosopher Epictetus) ద్వారా చర్చించబడిన అంశమైయున్నది. వివాహమైన వ్యక్తిని అన్నివిధముల దాడిచేసిన చింతలను అతడు ఒక పెద్ద పేరాగ్రాపు (పరిచ్ఛేదము)లో సూచించినాడు,

> . . . అతడు తన మామగారికి, మిగిలిన తన భార్యాబంధువులకు, తన భార్యకు నిర్దిష్టమైన సేవలు అందించవలెను; చివరకు తన స్వంత కుటుంబస్తులకు సేవలు

అందించుటకు తన ఉద్యోగమునుండి తోలిపేయబడతాడు . . . అతడు పాత్ర తీసికొని పిల్లలకు నీళ్ళు కాయవలెను, స్నానపు తొట్టిలో స్నానము చేయించవలెను; తన భార్య బిడ్డను కనినప్పుడు ఆమెకు ఉన్ని వస్త్రములు, నూనె, మంచము, ఒక గ్లాసు (ఇంకా ఇంకా అనేకము) అందించవలెను; అతని మిగతా పనిని గురించి, మరియు అతని వ్యాకులమును గూర్చి మాటలాడకూడదు.[20]

ఈ చింతలన్నిటిని ఆలోచించి, కనీసము తత్వవేత్తలు వివాహము చేసికొనకూడదని Epictetus సిఫారసు చేసినాడు.

Epictetus ద్వారా తయారుచేయబడిన జాబితాలోని విషయములు, పౌలువి కాదు, అయితే అవి ఒకే విధముగా ఉన్నవి. భౌతిక మరియు ఉద్రేక బాధలు వెంటనే కనిపించినట్లు పౌలు ఊహించి ఉండవచ్చును. Epictetus లాంటి తత్వవేత్తకంటె పెండ్లిచేసికొనిన కొరింథీ క్రైస్తవులకు కుటుంబవిషయములు ఎక్కువ వత్తిడి కలిగించి ఉండవచ్చును. వివాహ భాగస్వామి మరియు పిల్లలు క్రీస్తును ఒప్పుకొనిన ఫలితములను భరించవలసియుంటుంది. క్రీస్తును ఒప్పుకొనుట మరియు ప్రియమైన వారిని కాపాడుకొనుటకు మధ్య కష్టమైన ఎన్నిక చేయుటకు భార్యలు భర్తలు బలవంతపెట్టబడతారని పౌలుకు తెలుసు. ఉదాహరణకు, పౌలు వివాహము చేసికొని ఉన్నట్లయితే, అతని అపొస్తలత్వపు పని మరియు బాధలు అతని కుటుంబజీవితముపై కచ్చితముగా ప్రభావము చూపేవి (2 కొరింథీ. 11:22-29 చూడండి).

**వచనము 34.** 7:33, 34లో, "విషయమై" (μεριμνᾶ, *merimna*) అను క్రియ ఏకవచనము.[21] ఒకడు బహువచన క్రియను తీసికొనుటకు, మిశ్రమ అంశము (అక్షరార్థముగా, "పెండ్లికాని స్త్రీ మరియు కన్యక")ను ఎదురు చూచినప్పటికి ఇక్కడ విషయము అదికాదు. దీనిని వివరించు ఒక మార్గము "పెండ్లికాని స్త్రీ"కి వివరణగా "కన్యక"ను అర్థము చేసికొనుట. భావము, "పెండ్లికాని స్త్రీ, అనగా కన్యక"కు సంబంధించి ఉన్నది. అయినప్పటికి, ఇక్కడ "మరియు" (καί, *kai*) అనునది వికారముగా కనిపిస్తుంది. ఇంగ్లీషులో కర్త-క్రియతో అంగీకారము అవసరమైనంతగా గ్రీకులో అవసరములేదు అను గుర్తింపుతో మంచి వివరణ వస్తుంది. "పెండ్లికాని స్త్రీకి (కన్యక కూడ) సంబంధించి" అక్షరార్థ గ్రీకు భాషాంతరము కొంత క్రమములో ఉండి ఉండవచ్చును. ఈ వాక్యము యొక్క మంచి అవగాహనను NASB ఇస్తుంది: **అటువలెనే పెండ్లికాని స్త్రీయు కన్యకయు . . . లోక విషయమైనవాటిని గూర్చి చింతిచుచున్నది.** "పెండ్లికాని స్త్రీ లేక కన్యక చింతించుచున్నది . . ." అని NIVలో ఉన్నది. రెండు తర్జుమాలలో పౌలు రెండు గుంపుల స్త్రీలను సూచిస్తున్నాడు. ఒక గుంపులోని స్త్రీలు విధవాత్వమువలనో లేక విడాకులు తీసికొనుటవలననో పెండ్లిచేసికొనలేదు, మరియు రెండవ గుంపులో ఉన్న స్త్రీలు ఎప్పుడును పెండ్లిచేసికొని యుండలేదు. ఈ వ్యాఖ్యానము సందర్భమునకు తగినట్లుగా ఉంటుంది. పెండ్లికాని స్త్రీలలో కన్యకలు ఒకేఒక భాగమైయున్నారు, అయితే వారు మాత్రమే ప్రత్యేకముగా ఉదహరింపబడియున్నారు.

పౌలు వాదము ఏమిటంటే, ఆ వ్యక్తి - పురుషుడు (7:33) లేక స్త్రీ (7:34) -

భాగస్వామికి మరియు పిల్లలకు సేవచేయుటకు శక్తిని వినియోగించుటకు వారు వివాహ బాధ్యతలను తీసికొనినారు. కుటుంబము కొరకు క్రైస్తవుడు తీసికొను సాధారణ భద్రతకు అవిశ్వాసులు చింతలను జతచేసినప్పుడు, అతడు, ఆమె ప్రభువునకు విధేయత చూపుటలో కలత చెందుతారు. "లోక విషయమైన వాటిని గూర్చి" విశ్వాసులు సాధారణముగా సంబంధములేకుండ ఉండవచ్చునని అపొస్తలుడు వాదించలేదు. యూదయాలోని దరిద్రులకు అతడు చందా తీసికొని వెళ్లుతున్నప్పుడు (1 కొరింథీ. 16:1) లోక విషయములలో అతని సంబంధమును తెలియజేసి నాడు. అంతేకాక, క్రీస్తుకు విధేయత చూపుటలో **శరీరమందును ఆత్మయందును** పవిత్రతతో పాటు, క్రైస్తవ ప్రాథమిక అక్కర కలిగియుండవలెనని అతడు సమర్థించినాడు. ఆ దృష్టినుండి అతనిని కలతపెట్టునదేదైనా దానిని తప్పించుకొనవలెను.

**వచనము 35.** కొరింథీ క్రైస్తవులు జీవించిన పరిస్థితులలో వివాహము ప్రత్యేకమైనదని ఆలోచించు పెండ్లికానివారికి సంబంధించిన పౌలు ఆజ్ఞలు. ఆ కారణమునుబట్టి, అతడు హెచ్చరికగా ఉన్నాడు. 7:25లో అంశమును మొదలుపెట్టిన తరువాత, "ఇప్పటి ఇబ్బందినిబట్టి . . . మేలని తలంచు చున్నాను" అని వ్రాసినాడు (7:26). అతని మాటతీరు లొంగని స్థితిని సూచించలేదు. **మీకు ఉరియొడ్డవలెనని** [βρόχον, *brochon*] కాదు గాని . . . **ఇది మీ ప్రయోజనము నిమిత్తమే** చెప్పుచున్నాను అని పౌలు జతచేసినాడు. ఈ వాక్యముయొక్క మరీ అక్షరార్థమైన మరియు మరీ కాంతివంతమైన తర్జుమా "నీ చుట్టు నీవు ఉరి భిగించుకొనవద్దు."

బోధ (ఉదాహరణకు, గలతీ. 5:1-3) లేక నైతికత (ఉదాహరణకు, 1 కొరింథీ. 6:9, 10) అను ప్రధాన విషయములు వివాదాంశము అయినప్పుడు, పౌలు రాజీపడలేదు. అయినప్పటికి, ఈ సందర్భములో అతడు వ్యక్తిగత పరిస్థితులను గుర్తించినాడు, వారి ప్రత్యేక సమస్యలకు వారు తెలివిగా ఉండి సువార్తలో పొందుపరచబడిన సూత్రములను అన్వయించుకొనుటకు విశ్వాసులను కోరినారు. దానిని మనస్సులో ఉంచుకొని, అతడు కొరింథులోని క్రైస్తవులకు తన శ్రేష్టమైన సలహాను ఇచ్చినాడు. ఈ విషయములో వివాహము చేసికొనవలెనని ఆలోచించు వ్యక్తియొక్క మనస్సాక్షి అతని చివరి మధ్యవర్తియై యున్నది అని అతడు స్పష్టము చేసినాడు. తొందరేమియు లేక ప్రభువు సన్నిధానవర్తనులై యుండవలెనని అపొస్తలుడు తన చదువరులను అర్థించినాడు.

## "ఈ విషయములో తన యిష్టము చొప్పున" (7:36-38)

**36అయితే ఒకని కుమార్తెకు ఈడు మించిపోయిన యెడలను, ఆమెకు వివాహము చేయవలసివచ్చిన యెడలను, ఆమెకు వివాహము చేయకపోవుట యోగ్యమైనది కాదని ఒకడు తలంచినయెడలను, అతడు తన యిష్టముచొప్పున పెండ్లిచేయవచ్చును; అందులో పాపములేదు, ఆమె పెండ్లి చేసికొనవచ్చును. 37ఎవడైనను తన కుమార్తెకు పెండ్లిచేయనవసరము లేకయుండి, అతడు స్థిరచిత్తుడును, తన ఇష్టప్రకారము జరుప శక్తిగలవాడునై, ఆమెను వివాహము లేకుండ ఉంచవలెనని తన మనస్సులో నిశ్చయించుకొనిన యెడల బాగుగా ప్రవర్తించు చున్నాడు. 38కాబట్టి తన కుమార్తెకు**

**పెండ్లిచేయువాడు బాగుగా ప్రవర్తించుచున్నాడు, పెండ్లి చేయనివాడు మరి బాగుగా ప్రవర్తించుచున్నాడు.**

**వచనము 36.** 7:36ఎ ని KJV ఇలా తర్జుమా చేసినది, "ఏ పురుషుడైనా తన కన్యకకు [వివాహము చేయకపోవుట] యోగ్యమైనది కాదని తలంచినయెడల." "యోగ్యమైనది కాదని" అను మాటయొక్క అర్థము విషయములో చదువరులను అనిశ్చితిలో విడచుటతోపాటు, ఈ ప్రకటనలో "అతని/తన" అను మాటకు ముందున్న దాని విషయములో స్పష్టతలేదు. స్త్రీ విషయములో సరిగా ప్రవర్తింపని మనిషి యొక్క గుర్తింపుపై ఆ వచనము యొక్క అర్థము తిరుగుచున్నది. NIV 2011 ఈ వాక్య భాగమును "అతని ఆదాయముతో" అను మాటతో స్పష్టపరచినది. ఆ విధముగా అర్థము చేసికొనినప్పుడు, పౌలు చెప్పినది, లైంగిక సంబంధమును పంచుకొనిన పురుషుడు స్త్రీ వివాహమును చేసికొన కుండుట కష్టమవుతుంది.

NASB తర్జుమాధారులు ఈ వచనమును వేరే విధముగా అర్థము చేసికొనినారు. 7:36ఎ కు వారు ఇలా భాషాంతరము చేసినారు, **ఏ మనిషైనా తన కన్యకయైన కుమార్తెపట్ల అనుచితముగా ప్రవర్తిస్తున్నానని ఆలోచించినట్లయితే.** ఈ వాక్యము, కొరింథులోని పితృస్వామ్య సంస్కృతిలో తండ్రి తన కుమార్తె వివాహము చేసికొనక ముందు అవివాహితయైన ఆ యౌవన స్త్రీకి అనుమతి ఇవ్వవలసిన అవసరమున్నదని అనుకొనునట్లు చేస్తుంది. విషయమదైతే, తమ కుమార్తెలు వివాహము చేసికొనకుండ నిషేదించుట ద్వారా తండ్రులు అనుచితముగా ప్రవర్తిస్తున్నారా లేదా అని వారు ఆలోచించుకొనవలెనని పౌలు చెబుతు ఉండి ఉండవచ్చును. "ఇప్పటి ఇబ్బందినిబట్టి" (7:26) అదేమైనప్పటికి, లోంగని నిషేదముకంటె, కుటుంబములో సమాధానము మరియు కన్యకయొక్క సంక్షేమము చాలా ప్రాముఖ్యమైనవి. తలిదండ్రుల ద్వారా వ్యక్తిగతముగా చేయబడు నిర్ణయములు గౌరవింపబడవలెను; బయటకు వచ్చిన విభేదములను సహించవలెను.

1970లో ముద్రింపబడిన NEB మూడవ ఎన్నికను ఇస్తుంది: "ఒక వ్యక్తి బ్రహ్మచర్యములో భాగస్వామిని కలిగియున్నట్లయితే." ఈ అభ్యాసము ఎంత విస్తృతముగా వ్యాపించినదో అంచనా వేయుట కష్టము; అయితే రెండవ శతాబ్దములో, కొంతమంది క్రైస్తవులు వివాహముకంటె బ్రహ్మచర్యము అతి పవిత్రమైన స్థితి అని ఒప్పింపబడినారు. పెండ్లిచేసి కొనవలెనను సాంఘీక వత్తిడి క్రింద, ఒకే కప్పుక్రింద జీవించుటకు అంగీకరించినప్పటికి ఆ జంట లైంగిక సంబంధమునుండి వేరుగా ఉంటారు. పౌలు అలాంటి "కన్యక వివాహమును" తన మనస్సులో కలిగియుండ వచ్చునని NEB పదబంధము సూచిస్తుంది. అయినప్పటికి, కొరింథీ పత్రికలలో గాని లేక మరెక్కడైనా గాని అలాంటి అభ్యాసము పౌలు చదువరులలో ప్రస్తుతమున్నదను రుజువులు కనిపించలేదు. ఒకడు ఈ ఉద్దేశమును క్షేమముగా కొట్టివేయవచ్చును. NEBకి తరువాత వచ్చి 1989లో ముద్రించబడిన REB ఆ తర్జుమాను విడిచిపెట్టినది; NIV NRSV తో ఏకీభవించుటలో "అతడు ప్రధానము చేసికొనిన బాలిక" అని ఉన్నది.

"అనుచితముగా ప్రవర్తించుట" (ἀσχημονεῖν, *aschēmonein*) యొక్క

అర్థమేమిటి? ఇక్కడ ప్రశ్నింపబడుతున్న వ్యక్తి వివాహములో కన్యకను చేసికొనువాడా లేక కన్యకను ఇచ్చువాడా అని ఆలోచించుటపై ఆధారపడియున్నది. తన కుమార్తెకు వివాహము చేయటమా లేక మానటమా అని నిర్ణయించుకొను తండ్రి పౌలు ఉద్దేశములో ఉన్నాడని వాదించువారు 38వ వచనమును సూచిస్తారు. అదే వ్యక్తిని గూర్చి ఆలోచించవలసిన అవసరమున్నది, అయితే 36వ వచనములో పౌలు "పెండ్లి చేయుటకు" (γαμέω, *gameō*) అను క్రియా రూపమును వాడినాడు. 38వ వచనములో γαμίζω (*gamizō*) అను క్రియా పదమును వాడినాడు, "వివాహమునకు ఇచ్చుట" అని దాని సాధారణ అర్థము (మత్తయి 22:30; 24:38). ఆదాయము కాక, తండ్రి తన కుమార్తెను వివాహములో ఇచ్చుటవలన, రెండు వచనములలో తండ్రి కర్త అనునది తర్కము. ఈ విధానములో అర్థము చేసికొనుట, తన కుమార్తె **ఈడు మించిపోయి** (ἦ ὑπέρακμος, *ē huperakmos*) వివాహము చేసికొని కుటుంబమును ప్రారంభించుట కోరుకొనిన తరువాత తన కుమార్తెను అతడు నిషేదించినట్లయితే ఆ వ్యక్తి "అనుచితముగా ప్రవర్తించినట్లవుతుంది."

"ప్రధానము చేయబడిన కన్యక"ను (NIV) గూర్చి కొంత వ్యత్యాసము కొరకు వాదించువారు బలమైన విషయము కలిగియున్నారు. మొదట NASB "ఆమె పెండ్లి చేసికొనవచ్చును" అను దాని భాషాంతరమును γαμείτωσαν (*gameitōsan*) బట్టి ప్రశ్నింపబడ వచ్చును. ఆ మాట ప్రధమ పురుష బహువచన విధ్యర్థకమైయున్నది. "వారిని పెండ్లిచేసికొన నిమ్ము" అని ఎందుకు తర్జుమాచేయబడలేదు? తరువాత 36వ వచనములో "పెండ్లిచేసికొనుటకు" γαμέω (*gameō*) అను క్రియా పదము 38వ వచనములో "పెండ్లికిచ్చుటకు" γαμίζω (*gamizō*) అను క్రియా పదము పరస్పరము మార్చదగినవి. లెగ్జికన్ను *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature*, విస్తృతముగా వాడి ఉన్నతముగా ఎంచిన ఒకరు, సందర్భములో రెండు క్రియా పదాలు ఒకే అర్థమును ఇచ్చుచున్నవని చూచుటకు ఈ సందర్భము మంచిదని వాదించుచున్నాడు.[22] ఈ విషయములో, అనుచితముగా ప్రవర్తించు వాడు పెండ్లిచేసికొన కోరుకొనువాడై యుండవచ్చును.

NASBలో "ఆమెకు ఈడు మించిపోయినయెడల" అను వాక్యభాగముద్వారా అదనపు చిక్కు జతచేయబడినది. గ్రీకు క్రియ ప్రధమ పురుష ఏకవచనములో లింగభేదములో ఏ వ్యత్యాసమును చేయకపోయినప్పటికి, "ఆమె," మరియు "అతను" అను తర్జుమా సమానముగా సాధ్యమైనది. NIVలో "ఆమె సంవత్సరములు గడచినదైన" అని ఉన్నది, అయితే NRSVలో "అతని మనోభావములు బలముగా ఉన్నందున" అని ఉన్నది. అధికమైన సందర్భములు NRSVని బలపరుస్తున్నాయి. ఇంతకుముందటి వచనములు, లైంగిక కోరికలు మరియు వివాహమునకు సంబంధించినవి, ఏ వయస్సులో యౌవన స్త్రీ వివాహమునకు మొగ్గు చూపుతుందో ఆ వయస్సుకు సంబంధించినవి కావు. చదువరి అంశములో కొంత కొనసాగింపును ఎదురు చూడవచ్చును.

తర్జుమా యొక్క సూక్ష్మ భేదములు వ్యత్యాసమైయున్నవి కాబట్టి ఆలోచించుటకు యోగ్యమైనవి, నేటి సంఘమునకు అన్వయించుటకు అభ్యాసపూర్వకమైన ఫలితము

గొప్పది కాదు. రెండు విషయములలో, ఆసక్తి కలిగిన పక్షమువారికి పౌలు వివాహము అంగీకరమైనదని సలహా ఇస్తున్నాడు. పౌలు హెచ్చరిక, వివాహములో తన కుమార్తెను ఇవ్వవలె నని ఆలోచించు వ్యక్తిపై కాక, వివాహము చేసికొనవలెనని ఆలోచించు వ్యక్తిపై గురిపెట్టబడినదనునది శ్రేష్టమైన వ్యాఖ్యానమైయున్నది. 37, 38 వచనములు ముగింపును బలపరుస్తున్నాయి.

**వచనము 37.** విశ్వాసులు తరచుగా నైతిక సూచనలతో ఉన్న నిర్ణయములను ఎదుర్కొనుటలో "నీవు చేయవచ్చును," "నీవు చేయకూడదు" అని కేవలము చెప్పుటవలన సత్క్రియల క్రమము తీర్మానించబడదు. కొరింథు సంఘములో వివాహమును గూర్చి ఆలోచించువారి విషయము అలాగే ఉన్నది. వివాదములోనున్న మనోభావము, మరియు అనుసరించబడుతున్న ఆచారములలో కలిసియున్న ప్రజలపై ఆధారపడి, ఒకరికి మంచి నిర్ణయమైనది మరొకరికి మంచిది కాకపోవచ్చును. అయితే, కొనసాగుటకు వివాహము ఒక మంచి మార్గమను సాధ్యతను అపొస్తలుడు అనుమతించినాడని 7:36లోని వ్యాఖ్యానపు విషయమును ఒకడు తీర్మానించవచ్చును. ఫలితముగా జరుగుదానిని అంగీకరించి, అపొస్తలుడు తన ముందటి సలహాకు తిరిగినాడు, అయితే ప్రత్యేక విషయములతో తిరిగినాడు.

"ఇప్పటి ఇబ్బందినిబట్టి" (7:26) వివాహమును గూర్చి ఆలోచించువానికి పెండ్లికాకుండ ఉండుట మంచిదని పౌలు మార్గనిర్దేశము చేసినాడు. ఈ లోకపు నటన గతించుచున్నట్లు (7:31) కొరింథీ క్రైస్తవులు చూచియున్నప్పటికి, ఒకడు తన **హృదయములో స్థిరముగా** నిలిచియుంటే అతనికి బ్రహ్మచర్యము మంచి ఎన్నికయైయుంటుంది. వేరే విధముగా చెబితే, బలమైన మనోనిబ్బరము (**తన స్వంత చిత్తముపై అధికారము**) కలిగినవానికి మరియు అది **అతని స్వంత హృదయములో నిర్ణయించు కొనినవానికి** పైన చెప్పిన వివాహము తెలివైనది.

పితృస్వామ్య వైఖరిలో, పౌలు స్త్రీనిగూర్చి చాలా తక్కువ తెలియజేసినాడు. నిర్ణయము పురుషునిది. అతని కోరికలకు విలువనిచ్చి, ఆత్మనిగ్రహముతో కోరికను సమాధానపరచి, "అతని కన్యక"ను జాగ్రత్తగా విచారించి, వివాహమునుగూర్చి అతడు చాలా జాగ్రత్తగా ఆలోచించవలసి యున్నది; లోకపు నటన గతించిపోతుందన్న (7:31) దృక్పథముతో విషయములను తూచవలెను, అప్పుడు పెండ్లిచేయుట మంచిదా కాదా అని నిర్ణయము తీసికొనవలెను. **బాగుగా ప్రవర్తించుచున్నాడు** అని పౌలు చెప్పినాడు. సాంఘీక వత్తిడి లేకుండ, బయటినుండి **నిర్భంధము లేకుండ**, అతడు స్థిరచిత్తుడై తన ఇష్టముచొప్పున తీర్మానించవలెను. తనకు తన పెండ్లి భాగస్వామికి మంచిగా ఉండే నిర్ణయములను మాత్రమే తీసికొనవలెను. ఈ వ్యాఖ్యానము సరైనదైతే, NASB తర్జుమాదారుల ద్వారా **కుమార్తెను** జతచేయుట తెలివితక్కువ సలహా అవుతుంది. విషయములో ఉన్న వ్యక్తి, భార్యను తీసికొనవలెనని ఆలోచించు మనిషి, వివాహములో తన కుమార్తెను ఇచ్చు తండ్రి కాదు.

**వచనము 38.** సంక్షేప ప్రకటనతో, 7:25లో పౌలు ప్రారంభించిన చర్చను అతడు ముగింపునకు తెచ్చినాడు. అదే సమయములో, క్రొత్తగా వివాహము చేసికొనువాడు తానున్న స్థితిలోనే యుండుట మంచిదని ఆయన సంక్షేపిస్తున్నాడు (7:20).

సార్వత్రికముగా "సరైన" జవాబులేని ప్రశ్నతో క్రైస్తవులకు సహాయపడుటకు పౌలు పట్టించుకొనుటకు తన సలహాను ఇచ్చుచున్నాడు. చాలా నైతిక కోరికలు తప్పు ఒప్పు ప్రత్యమ్నాయాలను స్పష్టపరచినవి; అయితే వివాహము చేసికొనుటకు ఎన్నుకొను విషయములో, అలాగే బహుశా ఇతర విషయములలో, భక్తిగల నిర్ణయములు తీసికొనుటలో, పరిస్థితులు మరియు వ్యక్తిగత ఇష్టములు ప్రవేశిస్తాయి. ఇంకా, అతడు తీసికొను చర్యయొక్క చివరి క్రమములో కంటె, అతడు నిర్ణయములను తూచుచుండగా, కోరిక యొక్క న్యాయము విశ్వాసి యొక్క ఆత్మలో ఉండవచ్చును.

"పెండ్లికిచ్చుట" (γαμίζω, *gamizō*) అను క్రియ పౌలు రచనలలో ఇక్కడ మాత్రమే కనిపిస్తుంది, అది యేసుద్వారా ఆరుసార్లు వాడబడినది. ఆయన ప్రకటనలలో ఆ మాట "పెండ్లికిచ్చుచు" అను పొందికైన అర్థము కలిగియున్నది (మత్తయి 24:38) లేక. అనుకూలముగా, "పెండ్లికియ్యబడుట" (మత్తయి 22:30; మార్కు 12:25; లూకా 17:27; 20:34, 35). ఈ మాట క్రొత్త నిబంధనకు ముందు ఏ గ్రీకు సాహిత్యములోను సంభవించలేదు. దాని ఉపయోగము ఇక్కడ, 7:36 మరియు 7:38లో "కన్యకయైన కుమార్తె" అనునది NASB తర్జుమాకు అనుకూలముగా బలమైన వాదమైయున్నది. అయితే, క్రొత్త నిబంధనలో మరియు ఎక్కడైనా ఈ క్రియ పదము యొక్క లోటు సందర్భముతో రెట్టింపవుతుంది, 7:26లో అతడు ఇంతకుముందే ఏమి చెప్పినాడో పౌలు దానినే కేవలము ప్రత్యామ్నాయ పద్ధతిలో తెలియజేస్తున్నాడని సూచిస్తుంది. అనగా, ఇప్పటి ఇబ్బందినిబట్టి పెండ్లిచేసికొనమని సలహా ఇచ్చేలా లేదు అని అతడు మరల చెబుతున్నాడు, అయితే ఏదో ఒక విధముగా వివాహము చేసికొనినవారు పాపము చేయుటలేదు.

## "మరల పునర్వివాహము కోరవద్దు" (7:39, 40)

**[39]భార్య తన భర్త బ్రదికియున్నంతకాలము బద్ధురాలైయుండును, భర్త మృతి పొందినయెడల ఆమెకిష్టమైనవానిని పెండ్లిచేసికొనుటకు స్వతంత్రు రాలై యుండునుగాని ప్రభువునందు మాత్రమే పెండ్లిచేసికొనవలెను. [40]అయితే ఆమె విధవరాలుగా ఉండినట్టయిన మరి ధన్యురాలని నా అభిప్రాయము. దేవుని ఆత్మ నాకును కలిగియున్నదని తలంచు కొనుచున్నాను.**

**వచనము 39.** వివాహమునుగూర్చి పౌలు చెప్పినవాటిలో మొట్టమొదటిది క్రైస్తవులు తన భాగస్వామిని పరిత్యజించకూడదు (7:10, 11). ఈ విషయమునకు సంబంధించి అతడు ఏ ప్రత్యేకతలను తెలియజేయలేదు. వివాహ అంశమునుగూర్చి అతని ప్రస్తావన చివరిలో, అతడు ఇంతకుముందు చెప్పిన దానిని తిరిగి చెప్పినాడు: **భార్య తన భర్త బ్రదికియున్నంతకాలము బద్ధురాలైయుండును.** అలాగే, భర్తకూడ తన భార్య బ్రదికియున్నంతకాలము బద్ధుడైయుండవలెనని మనము ఊహించ వచ్చును. పౌలు తను ప్రారంభించిన దాని దగ్గరకు తిరిగి వస్తున్నాడు (రోమా. 7:2 చూడండి).

7:25-38లోని ఉపదేశములు వివాహమును పూర్తిచేసిన యౌవనుడైన పురుషుని

సంబోధిస్తున్నాయి. 7:39, 40లో అదే నిర్ణయమును తీసికొనవలెననుకొను విధవరాలిపైపు తన శ్రద్ధ త్రిప్పినాడు. వివాహము జీవితకాల ఒప్పందము; అయితే అనేక సందర్భములలో, ఒక భాగస్వామి వేరొకరికంటె ముందు మరణిస్తారు. కొన్నిసార్లు భర్త లేక భార్య తమ భర్తనో లేక భార్యనో వైధవ్యములో వెనుక విడిచిపెట్టి, పిన్నవయస్సులోనే మరణిస్తారు. మరణించినవారి గౌరవార్థము, భక్తి ప్రేమలచేత లాగబడి, బ్రదికియున్న భార్య లేక భర్త ఎవరిని పెండ్లి చేసికొనకూడదని జీవితకాల నిర్బంధమును తమపై విధించుకొంటారు. అలాంటి తీర్మానము విషయములో పౌలుకు ఏ అభ్యంతరము లేదు, అయితే ప్రభువుకు విశ్వాసపాత్రముగా ఉండుటకు అలాంటి ప్రతిజ్ఞ అవసరము లేదని పౌలు స్పష్టము చేసినాడు.

భర్త లేక భార్య మరణించినప్పుడు, బ్రదికియున్న భాగస్వామి రెండవ వివాహము చేసికొనుటకు స్వతంత్రుడైనాడు. పౌలు ఒక నిషేదము పెట్టినాడు: విధవరాలు **ప్రభువునందు మాత్రమే** పెండ్లిచేసికొనవలెను. **మరణించిన** (κοιμάομαι, *koimaomai*) అని తర్జుమాచేయబడిన మాట అక్షరార్థముగా "నిద్రించుట." ఇతర సందర్భములలో పౌలు ఈ మాటను ప్రత్యేకముగా విశ్వాసుల మరణముకొరకు వాడినాడు. పౌలు ఇక్కడ ఇలా అనుకొని ఉండవచ్చును, అనేక సందర్భములలో, క్రైస్తవ విధవరాలు క్రైస్తవ భర్తనే వివాహము చేసికొనవలెను.

"ప్రభువునందు" అనుమాట మొదటి చూపులో, విధవరాలు తోటి విశ్వాసిని తప్ప వేరొకరిని వివాహము చేసికొనకూడదని సూచిస్తుంది; అయితే కొందరు ఇతర అర్థము కొరకు వాదించినారు. పౌలు, విధవరాలు విశ్వాసిగా ఉండిపోవలెనని కోరుకొని ఉండవచ్చును, ఒకవేళ మరల పెండ్లిచేసికొంటే, ఆమె క్రైస్తవ సూత్రములద్వారా నడిపింపబడవలెను. ఆ సాధ్యతను అనుగ్రహించి కూడ, తన ప్రాథమ్యాలను క్రమపరచుకొనునట్లు క్రైస్తవ విధవరాలు విశ్వాసిని వివాహము చేసికొనుట ఆమె మొదటి సంబంధమని ఒకడు ఎదురుచూడ వచ్చును. "ప్రభువునందు" అను వాక్యమును నార్కిస్సు కుటుంబమునకు సంబంధించి (రోమా. 16:11) పౌలు వాడినప్పుడు, ఆ కుటుంబములో ఉన్నవారు (అందరు కాదు) క్రైస్తవులని అతడు స్పష్టము చేసినాడు. 7:39లో ఆ వాక్యము యొక్క అర్థము స్పష్టమవుతుంది.

**వచనము 40.** ఇప్పటి ఇబ్బందినిబట్టి (7:26) మరియు ఈ లోకపు నటన గతించిపోవుటను బట్టి (7:31) యౌవనులైన పురుషులు వివాహమును వాయిదా వేయటమో లేక మొత్తము వివాహమునుండి తప్పుకొనటమో తెలవిగల పనని పౌలు సలహా ఇచ్చినాడు. అయినప్పటికి, అపొస్తలుడు వివాహమును నిషేదించలేదు. అలాగే, విధవరాలు మరల పెండ్లిచేసికొనుట పాపముకాదని పౌలు స్పష్టముగా చెప్పినాడు, **ఆమె విధవరాలుగా ఉండినట్టయిన మరి ధన్యురాలని నా అభిప్రాయము** అని అతడు జతచేసినాడు. యౌవనస్థులైన పురుషులను వివాహము చేసికొనవద్దని సలహా ఇచ్చుటకు అవే కారణములు అతనిని నడిపంచినవి, వాటిని విధవరాండ్రకు కూడ సమానముగా అన్వయించినాడు. "ఇప్పటి ఇబ్బందినిబట్టి" క్రైస్తవులు అవిశ్వాసుల ద్వారా వ్యతిరేకింపబడినప్పుడు ఆమె సంతోషముగా ఉంటుంది ఎందుకంటె భర్తకు సంబంధించిన విషయములద్వారా ఆమె వత్తిడికి గురికాదు. దానితోపాటు ఆమె

ఆటంకములు లేకుండ ప్రభువును సేవించుటకు తన శక్తులన్నిటిని కేంద్రీకరించగలదు.

పెండ్లిచేసికొనవలెనని ఆలోచిస్తున్న యౌవన పురుషులకు పౌలు ఉపదేశిస్తున్నప్పుడు, అతడు "నా తాత్పర్యము చెప్పుచున్నాను" (7:25) అను మాటలను వాడినాడు. విధవరాండ్రకు "నా అభిప్రాయము" అని యోగ్యమైన సమానమైన మాట వాడినాడు. ఈ సారి, **దేవుని ఆత్మ నాకును కలిగియున్నదని తలంచుకొనుచున్నాను** అను మాటను జత చేసినాడు. ఈ విషయములపై పౌలు అభిప్రాయము ఆకస్మికమైన ప్రకటన కాదు, అయితే అతడు తన తాత్పర్యము చెప్పుటకు మరియు దేవునినుండి ఆజ్ఞను ఉదహరించుటకు మధ్య వ్యత్యాసమును చేయుట స్పష్టముగా ఉన్నది. అతడు ". . . భార్య భర్తను ఎడబాయకూడదు" (7:10) అని తన ఉద్దేశముగా చెప్పలేదు. తన తాత్పర్యముగా చెప్పిన మాటలు జాబితా చేసినప్పుడు, అవి కచ్చితముగా తప్పు ఒప్పు అని చెప్పలేని పరిస్థితులను గూర్చి పౌలు మాటలాడుచున్నాడు.

ఇంకా క్రైస్తవులకొరకైన మంచి కార్యక్రమము నిష్పక్షపాతమునకు సంబంధించిన విషయము కాదు. ఉదాహరణకు, ఒకని వృత్తి వడ్రంగమో, వ్యవసాయమో ఏదైనప్పటికి, సాధారణ పరిస్థితులలో విశ్వాసులకు నిష్పక్షపాతముమైన విషయములై యుండవచ్చును. విరుద్ధముగా, కొరింథులో ఇవ్వబడిన పరిస్థితిలో, ఒకని వివాహ స్థితి, అతని/ఆమె క్రైస్తవ జీవితమును బాధించు ఫలితములు కలిగియుండవచ్చును. కొరింథీయులకు నా తాత్వర్యము అని తన స్వంత స్వరమును పౌలు వినిపించినప్పుడు, వారు దానిని ఆకర్షణతో పొందవలెను ఎందుకంటె "దేవుని ఆత్మ" అతని హెచ్చరిక మాటలలో ప్రతిబింబించినది.

## అన్వయము

### వివాహము, జీవితకాల ఒప్పందము

ఒక పురుషుడు స్త్రీకి మధ్య శృంగార ప్రేమపై వివాహము నిర్మింపబడవలెనను ఉద్దేశము, లోక రంగస్థలముపై పూర్తిగా క్రొత్త విషయము. ఇస్సాకు సేవకుడు తిరిగివచ్చి తన యజమానునికి రిబ్కాను పరిచయము చేసినప్పుడు, "ఆమె అతనికి భార్య ఆయెను; అతడు ఆమెను ప్రేమించెను" (ఆది. 24:67) అని బైబిలు చెప్పుచున్నది. అది క్రమము: వివాహము ననుసరించి ప్రేమవస్తుంది. ఒప్పందము ముందు వస్తుంది, దానిని అనుసరించి ప్రేమపుడుతుంది. జీవిత కాలమంత తన భాగస్వామితో ఒప్పందమును కొనసాగించుటకు అతడు, ఆమె ఎన్నుకొనునట్లు, ఒకడు ప్రేమించుటను ఎన్నుకొంటాడు. ప్రేమ, భర్త లేక భార్యకు ఆపాదించు యోగ్యతలతో కంటె ఇతర వ్యక్తిని గూర్చి జాగ్రత్త తీసికొను ఒకని సామర్థ్యముతో ఎక్కువ పని చేస్తుంది. తలక్రిందులుగా, ఒక పురుషుడు లేక స్త్రీ తన భాగస్వామికి విడాకులు ఇచ్చినప్పుడు, విడాకులు పొందిన భాగస్వామి ప్రేమ లక్షణములను గూర్చి చెప్పుటకంటె, విడాకులు ఇచ్చిన అతని, ఆమె ప్రేమసామర్థ్యమును గూర్చి బహుశా ఎక్కువ చెప్పవచ్చును. భర్తలు తమ భార్యలను

ప్రేమించవలెనని పౌలు ఆజ్ఞా పించినప్పుడు (ఎఫెసీ. 5:25), ఆకర్షణ లేక మోహముకంటె ఎక్కువ గంభీరమైన దానిని గూర్చిన ఆజ్ఞను అతడు ఇచ్చియున్నాడు.

నిర్వచనము ద్వారా, బైబిలు వివాహమును జీవితకాల ఒప్పందముగా చూస్తుంది. ఒప్పందము మూడు దశలలో స్థాపించబడినది: మొదటిది, *వివాహము చేసికొను ఇద్దరు వ్యక్తులు దేవుని తమ ప్రక్క* నిలువ బెట్టుకొనవలెను లేక దేవుని పక్షముగా నిలువవలెను. ఆదియందు దేవుడిలా చెప్పినాడు, "కాబట్టి పురుషుడు తన తండ్రిని తన తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును; వారు ఏక శరీరమైయుందురు" (ఆది. 2:24). పితరుల గురించిన కథలు మాతృస్వామ్య స్త్రీలను గురించిన కథలు కూడ. దేవుని నడిపింపును అనుసరించు భర్త మరియు భార్య ఒకరినొకరు గౌరవించుకొంటారు మరియు ఒకరిపై ఒకరు ఆధారపడు స్థితిలో మర్యాదగా వ్యవహరిస్తారు; ప్రియమైనవారి ద్వారా ఒకరికొకరు గాయపరచబడి హానిపొందుటను వారు ఆలోచిస్తారు.

*రెండవది, వివాహములో ఇద్దరు వ్యక్తులు ఒకరితో ఒకరు ఒప్పందము చేసికొంటారు.* ఒక వ్యక్తి తన్ను నిజముగా ఎరిగి యున్నాడని మరియు తన బలహీనతలకు బదులు తనను గాఢముగా ప్రేమిస్తున్నాడని ప్రతి స్త్రీ నమ్మవలసియున్నది. ఒకరు తన్ను ప్రేమిస్తున్నారని మరియు షరతులులేకుండ తనను గౌరవిస్తున్నారని ప్రతి పురుషుడు ఎరుగవలెను. వివాహ భాగస్వామితో ఒప్పందము అనగా తన భార్యకు అతడు ప్రపంచములో అతి ప్రాముఖ్యమైన వ్యక్తని అర్థము; లేక ఆమె తన భర్త జీవితములో అతి ప్రశస్తమైనదని అర్థము.

*మూడవది, వివాహము తాను జీవిస్తున్న విశాలమైన సమాజముతో ఒప్పందము: విస్తరించబడిన కుటుంబము, ఇరుగుపొరుగువారు, సమాజము, దేశము మరియు ప్రపంచము.* అది గతించిన మరియు ప్రస్తుత తరములతో ఒప్పందము. ఇంకా, అది దేవుని యెదుట ఒప్పందము. సమాజములో అవయవమైయున్న, ఏ క్రైస్తవ భాగస్వామి విడాకులు తీసికొనుటను మొదలుపెట్టకూడదని పౌలు ఆజ్ఞ (7:10, 11). ప్రపంచమంతట దేశములన్నిటిలో, వివాహము బహిరంగ న్యాయ ప్రకటనలో భాగమైయున్నది. బంధుత్వము, ఒప్పందము, మరియు నమ్మకమునకు వివాహము మూలరాయి ఎందుకంటె వివాహముపై ఆధారపడిన వాగ్దానములను ఒకరికొకరు పంచుకొనుటను ప్రజలు గౌరవిస్తారు. ఏదోఒక విధముగా చెడిపోయిన ప్రతి వివాహము ఉనికిలో ఉన్న ప్రతి వివాహమును భయపెడుతుంది. విజయవంతమైన వివాహ ములద్వారా సమాజము లబ్ధిపొందుతుంది.

## ప్రేమ, గౌరవము, మరియు పోషణ (7:1-24)

గత రెండు వేల సంవత్సరములనుండి, బైబిలు బోధలు మార్చబడలేదు. మరొక ప్రక్క లోకం, చాలావరకు మార్చబడినది. ప్రజల జీవన విధానములో సాంఘీక విశేషములు, పిల్లల పెంపకము, మరియు కుటుంబ ఆచారములు మార్చబడినవి. అలాగే బైబిలు బోధలుకూడ, అయితే బైబిలు బోధలలో వాటిపై వత్తిడి పెట్టవలసిన కొన్ని ప్రత్యేక భాగములు ఆయా కాములలో, ఆయా స్థలములలో విభేదింపబడినవి. క్రైస్తవ

బోధకుల పనులలో ఒకటి ఏమనగా, ప్రస్తుత తరముయొక్క ఆత్మీయ అవసరతలను సంబోధించు బైబిలు అంశముల సందేశమును వివరించుట. ఇది ఒక జిత్తులమారి పని.

ప్రస్తుత తరమునకు బైబిలునుండి ఏ బోధ అత్యవసరమైయున్నది? అధిక జ్ఞానులు మరియు భక్తిపరులైన విశ్వాసులు ప్రస్తుత తరమునకు అతి ప్రాముఖ్యమైన ఆత్మీయ అవసరత వివాహమునకు, గృహమునకు మరియు కుటుంబమునకు సంబంధించిన బోధని చెబుతున్నారు. ఆదియందు దేవుడు జీవిత సహచరులుగా ఉండుటకు ఒక పురుషుని, ఒక స్త్రీని సృష్టించినాడు. ఆ విధముగానే ఇప్పుడు ఉండవలసి యున్నది, అయితే నేటి ప్రపంచములో లైంగిక ప్రవర్తనపై బైబిలు ప్రభావము కొద్దిగా ఉన్నది లేక అసలులేదు అన్నదానికి మధ్య ఉన్నట్లు భక్తిగల ప్రజలు ఎరిగినారు. పురుషులు స్త్రీలు వివాహమును తిరస్కరించినప్పుడు, లేక వివాహ ప్రమాణములు తేలికగా కరిగిపోయినప్పుడు, ఫలితములు జీవితమంతా ప్రాకిపోతాయి.

విచ్ఛిన్నమయిన వివాహ ఫలితములు, ఎవరైతే వారి ఒప్పందము లను అలక్ష్యము చేస్తారో వారే భరించవలసి ఉంటుంది, ఆ వ్యక్తులు వారికి తగిన దానిని పొందినారని మనము ముగింపునకు వస్తాము. అలాంటిది అప్పుడప్పుడు నిజమౌతుంది. వివాహములు విఫలమైనప్పుడు, ఫలితములలో అనేకము ఏ భేదములేకుండ అమాయకులు మరియు పిల్లలపై పడతాయి.

వివాహ సంక్షోభములు పెద్ద పెద్ద నగరములకో లేక దూర ప్రాంతములకో పరిమితమైనవి కావు. సగముమంది పిల్లలకన్న ఎక్కువ, సాధారణముగా నాలుగవ తరగతి చదువు గ్రామీణ పిల్లలు అమెరిక సమాజములలో వారి జీవసంబంధమైన తండ్రి మరియు తల్లితో జీవిస్తున్నారు. గణాంకములు భయపెడుతున్నాయి. జీవ సంబంధ తలిదండ్రులకు వెలుపల జీవిస్తున్న పిల్లలు చాలా అధికముగా బడిమానినవారుగా ఉన్నారు; పేదిరకములో ఎదుగుతున్నారు, వివాహములేని తలిదండ్రులు అవుతున్నారు; మత్తుమందులకు, నేరములకు, మత్తుపానియములకు అలవాటు పడుతున్నారు. లైంగిక ఆకర్షణ తాత్కాలిక ఏర్పాటులో భాగమైనప్పుడు, ఫలితములు సమాజమంతట వ్యాపిస్తాయి.

సాంఘీక శాస్త్రవేత్తలు గణాంకముల సంపుటమును కూర్చుతున్నారు. ఈ లెక్కల ప్రకారము, గృహములు స్థిరముగా లేనప్పుడు, ఆకస్మిక మరణములు పెరుగుతాయి; దివాళా తీయటము తరచుగా జరుగుతుంది; పెదిరకము, హత్య, హింస మరియు దొంగతనము వృద్ధిచెందుతాయి. ఇరుగుపొరుగులో నేరచరితలేని ఎన్ని స్థిరమైన వివాహములు కొనసాగుచున్నవి? వివాహ ఒప్పందము తేలికగా తీసికొనబడినప్పుడు, మానవ జీవితపు విలువ తేలికైపోతుంది. తాత్కాలిక జీవన ఏర్పాట్ల మధ్య అన్యోన్య సంబంధము ఉత్పన్నమైతే, క్రమరహిత లైంగిక సంబంధములు, మరియు గర్భస్రావములు పెరుగుతాయని మనము కచ్చితముగా చెప్పవచ్చును.

పాశ్చాత్య ప్రపంచమంతట గృహములు అనైక్యతగా ఉంటుండగా, క్రైస్తవులు తమ్మును తాము మోసపుచ్చుకొన గోరుతారు. విశ్వాసులు దానిని గూర్చి ఆలోచించగోరుతారు, స్థిరమైన వివాహములకు సంఘములు స్వర్గధామములు. గణాంకములు వేరేవిధముగా చెబుతాయి. సాంప్రదాయ క్రైస్తవులలో విడాకుల వేగము,

సాధారణ జనసంద్రములోవలెనే ఉన్నవని వారు చెబుతున్నారు.

మనమేమి చేయవలెను? ఈ సంక్షోభమునకు క్రైస్తవ సందేశమును ఎలా అందిస్తాము? బైబిలులోని ఏ బోధ నొక్కి చెప్పవలసిన అవసరమున్నది? మొదట, బైబిలు ఏమి చెబుతుందో దానిని మనము బోధించగలిగితే, వివాహము జీవితకాల ఒప్పందము అని నిస్సంశయముగా చెప్పవలసియున్నది. వివాహమును భంగము చేయుట పాపము. పౌలు మాటలు స్పష్టముగా ఉన్నవి:

> మరియు పెండ్లియైన వారికి నేను కాదు ప్రభుపే ఆజ్ఞాపించునదేమనగా, భార్య భర్తను ఎడబాయకూడదు. ఎడబాసినయెడల పెండ్లిచేసికొనకుండవలెను; లేదా తన భర్తతో సమాధానపడవలెను. మరియు భర్త తన భార్యను పరిత్యజింపకూడదు (7:10, 11).

శ్లాఘనీయమైన వేరు వేరు ఉద్బిజ్జ కణములతో (hormones) ఇబ్బందిపడు యౌవన స్త్రీ పురుషుల మోహముతో నిజమైన ప్రేమ పుడుతుందా? బోధకుడు వారి వివాహ ప్రమాణాలను తిరిగి చెప్పించకముందు వారు కలిసి నిలబడినప్పుడు వాస్తవముగా నిజమైన ప్రేమ పుడుతుంది. ఈ దృష్టి ప్రకారము వివాహము, నిజమైన ప్రేమకు ప్రారంభము. Robert Louis Stevenson దానిని బాగుగా చెప్పినాడు:

> ప్రేమలో పడుట మరియు ప్రేమను పొందుట, అణచివేయు మరియు ఎదురుతిరుగు ఆత్మలకు తరచుగా కష్టమైన పనులౌతాయి; అయితే ప్రేమను కాపాడుకొనుట కొంత ప్రాముఖ్యమైన పని, దానికి పురుషుడు భార్య ఇద్దరు దయ మరియు ఇష్టమును తీసికొనిరావలసియున్నది. నిజమైన ప్రేమకథ దైవపీఠము దగ్గర ప్రారంభమవుతుంది, అతిసుందర విజ్ఞాన పోరాటము మరియు ఔదార్యము వివాహ జంటయెదుట ఉంచబడినప్పుడు . . . [23]

దైవపీఠము నిజమైన ప్రేమకు ఉచ్చస్థానము కాదు; అది ప్రారంభము. వివేకులకు, నిస్వార్థపరులకు, మరియు పరిపక్వత చెందినవారికి నిజమైన ప్రేమ దేవుని బహుమానము.

పౌలు బోధ ప్రభువు బోధ వంటిదే అని సువార్త లెక్కలు స్థిరపరుస్తున్నాయి. విశ్వాసులు సందిగ్ధములో ఉండవలసిన అవసరము లేదు. భర్తలు భార్యలద్వారా చేయబడిన ఒప్పందముల యొక్క శ్రేష్టత్వమును యేసు బోధించినాడు:

> సృష్ట్యాదినుండి (దేవుడు) వారిని పురుషునిగాను స్త్రీనిగాను కలుగ జేసెను. ఈ హేతువుచేత పురుషుడు తన తలిదండ్రులను విడిచిపెట్టి తన భార్యను హత్తుకొనును; వారిద్దరు ఏకశరీరమై యుందురు, గనుక వారిక ఇద్దరుగా నుండక యేకశరీరముగా నుందురు. కాబట్టి దేవుడు జతపరచిన వారిని మనుష్యుడు వేరుపరచ కూడదని వారితో చెప్పెను (మార్కు 10:6-9).

చాలా ప్రశ్నలు ఉత్పన్నమవుతాయి. పురుషుడు తన భారర్యను దూషిస్తే సంగతేమిటి? ఒక భాగస్వామి మరొకరిని ప్రేమిస్తే సంగతేమిటి? కొన్ని సందర్భములలో, చేయవలసిన మంచి పని, దూషింపబడుతున్న భాగస్వామి తన వివాహ భాగస్వామిని

విడిచిపెట్ట వచ్చును; అయితే ఆ విషయములో అతడు ఆమె పెండ్లిచేసికొనకుండ ఉండిపోవలెనని పౌలు చెప్పుచున్నాడు. వివాహమును వదిలివేయుటకు ఇది తేలికైన మార్గముగా చూడబడినప్పుడు కొందరు తిరిగి ఆలోచించునట్లు ఆ ఆలోచన కారణమవుతుంది. ఇంతవరకు నిశ్చయమైనది: ఒకరు లేక ఇద్దరు మరొకరిని ఎవరినైనా వివాహము చేసికొనవలెనని కోరుకొని వివాహము ను భంగము చేయుట దేవునికి విరుద్ధమైన పాపము. వివాహములోని ప్రతి భాగస్వామి అతను, ఆమె ఒకరికొకరు సమర్పించుకొనవలెనను ఎన్నిక చేసికొనవలెను. పౌలు ఈ ఆలోచన నివ్వవచ్చును: మీ వివాహము పనిచేసేలా చేయండి. క్రీస్తు మీ ప్రభువు అయినట్లయితే, నిన్ను ప్రేమించి నీకు సహకరించే వారిపట్ల నీవు జాగ్రత్త తీసికొనినట్లయితే, నీవు చేసిన లేక చేయబోవు ప్రమాణములు నీకు ప్రాముఖ్యమైనవయితే, అప్పుడు నీవు నిర్మిస్తున్న బలమైన వివాహమునకు నీ శక్తియొక్క ప్రతి చుక్కను ఇస్తావు.

"ఈ ప్రజల జ్ఞానమునకు ఆధారమేమిటి? వారి సంతోషకరమైన గృహములకు ఆధారమేమిటి? వారి పిల్లలు ఎదుగుచుండగా వారి గృహములు సంతోషకరమైన గృహములుగా ఎందుకు మారుచున్నవి?" అని ప్రపంచములు క్రీస్తు సంఘములయెదుట నిలువబడి అడుగు దినము రావలెనని క్రైస్తవులు ప్రార్థిస్తారు. ప్రక్కన నిలబడువారు, "ఈ ప్రజలు మొదట దేవుని గౌరవిస్తారు, ఆ తరువాత వారు ఒకరినొకరు గౌరవిస్తారు. వారి వివాహములు మరియు వారి గృహములు శ్రేష్టమైనవి" అని సమాధానమిస్తారు. దేవుడు వివాహమునకు కారకుడు. తన సృష్టియొక్క సంక్షేమము మరియు సంతోషము కొరకు ఆయన వివాహమును అనుగ్రహించినాడు. పురుషులు, స్త్రీలు; జీవితపు పూర్తి దీవెనలను అనుభవించ కోరుకొనువారు ఆలాగు చేయవలెను. పౌలు సలహా ఇది: నీకొరకు నీవు మంచి భార్యను లేక మంచి భర్తను కనుగొనుము. ఆ వ్యక్తిప్రక్కన నిలువబడుము. అతనిని ఆమెను ప్రేమించు మరియు సహకరించు.

దుఃఖకరమైన వివాహములకు కారణమును కనుగొనుట కష్టమైన పనికాదు. కొంతమంది భాగస్వాములు ఒకరిపై ఒకరు తమ బాధ్యతలన్నిటిని ఉంచుటకు ప్రయత్నిస్తారు, ప్రతి ఒక్కరు అతనిని ఆమెను సంతోషపెట్టు బాధ్యత ఇతరులదని ఆలోచిస్తారు. ఒకరు లేక ఇద్దరు తరచుగా పిర్యాదు చేయవచ్చును, తప్పులు వెదకవచ్చును, లేక అతను ఆమె జీవితములో కోల్పోయే వాటన్నిటితో కాపురము చేయవచ్చును. అలాంటి చర్యలు లేక వైఖరులు కచ్చితముగా విచారములను తీసికొని వస్తాయి.

విజయవంతమైన వివాహమునకు అద్భుతమైన సూత్రముకొరకు చూచువారు బహుశా దానిని కనుగొనలేరు. స్వల్ప పరస్పర సంబంధములో ప్రజలను నడిపించు నైతికతలు గృహములో పనిచేస్తాయి. విచారణ, యోచన మరియు మర్యాద అనునవి ఆకస్మిక పరిచయస్తుల కొరకు కాదు; అవి మంచి వివాహమును ఏర్పాటు చేయుటకు కూడ సహాయపడవచ్చును. మంచి వివాహమును కోరుకొను వారికి మంచి బైబిలు నడిపింపు ఎఫెసీ. 4:31, 32 ఉన్న ఆ దీవెనలన్నిటిని తీసికొనివస్తుంది:

సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ, సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి. ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి.

---

సూచనలు

[1]1984లో ముద్రించబడిన NIV యొక్క తర్జుమాదారులు 7:1లోని పదసముదాయము 7:26లో చెప్పిన "ఇప్పటి ఇబ్బందినిబట్టి" అది చట్ట విరుద్ధము కాకపోయినప్పటికి, వివాహము సూచింపదగినది కాదు, అను పౌలు హెచ్చరిక యొక్క ప్రారంభమని కచ్చితముగా అర్థము చేసికొనినారు. ఆ పాఠాంతరము 7:1లో తలక్రిందులు చేయబడిన కామాలు కలిగిలేదు. అయితే NIV యొక్క నవీకరించబడిన (2011) గ్రంథము అక్కడ తలక్రిందులు చేయబడిన కామాలను జతచేయలేదు. 6:12, 13 మరియు 7:1లోని పదసముదాయము, అవి యోగ్యతలను అనుసరించి ఉండుటవలన, పౌలు నిజముగా తన చదువరులు బాగా ఎరిగిన ప్రకటనలను చేసినాడని సూచిస్తున్నవి. [2]Richard B. Hays, *The Moral Vision of the New Testament: Community, Cross, New Creation* (San Francisco: Harper-San Francisco, 1996), 50. [3]Wayne A. Meeks, *The First Urban Christians: The Social World of the Apostle Paul*, 2nd ed. (New Haven, Conn.: Yale University Press, 2003), 100-1. [4]F. F. Bruce, *Paul: Apostle of the Heart Set Free* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 267. [5]ఇతర గురుతులు (ἀγάπη, *agapē*). [6]David E. Garland, *1 Corinthians,* Baker Exegetical Commentary (Grand Rapids, Mich.: Baker Academic, 2003), 295n. [7]Anthony C. Thiselton, *The First Epistle to the Corinthians: A Commentary on the Greek Text* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 2000), 527. [8]J. Carl Laney, "Paul and the Permanence of Marriage in 1 Corinthians 7," *Journal of the Evangelical Theological Society* 25 (September 1982): 287. [9]Celsus పిల్లలు మరియు "అవివేక స్త్రీల" మనస్సులను ధ్వంసము చేస్తున్నారని క్రైస్తవ బోధకులను నిందించినాడు. (Origen *Against Celsus* 3.55.) [10]2 కొరింథీ. పత్రికలోని పౌలు వ్యతిరేకులయొక్క గుర్తింపు తీవ్రమైన చర్చకు అంశమైనది. 2 కొరింథీ. 3:14-16లోని అపొస్తలుని మాటలు తరువాత కొరింథులో విస్తరించిన ధర్మశాస్త్రమును అనుసరించుటను గూర్చిన వివాదమును సూచిస్తున్నట్లున్నది.

[11]"Gymnasium" అనుమాట యొక్క ప్రారంభము గ్రీకు γυμνός (*gumnos*)లో కనుగొనబడినది. దాని అర్థము "అచ్ఛాదన లేని." [12]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature,* 3rd ed., rev. and ed. Frederick William Danker (Chicago: University of Chicago Press, 2000), 380. [13]1 మక్కబీలు 1:15 చూడండి; Josephus *Antiquities* 12.5.1 [12.241]. [14]దాసులు తమ స్వతంత్ర్యమును వెదకవద్దని పౌలు అర్థించిన విషయమును గార్లాండ్పరిశీలించినాడు. వ్యాఖ్యానము కొరకు న్యాయబద్ధమైన విషయమును అతడు ఆమోదించినాడు□□అయితే చివరిలో అతడు దానిని తిరస్కరించినాడు. (Garland, 308-10.) [15]Cato *Agriculture* 2.7. [16]మొదటి శతాబ్ధపు చివరికాలములోని ఉపన్యసకుడు, Dio Chrysostom "అధిక సంఖ్యాకులు" తమ్మును తాము బానిసత్వమునకు అమ్ముకొనుటను గూర్చి వ్యాఖ్యానించినాడు (Dio Chrysostom *Discourses* 15.23). అయినప్పటికి, ప్రసంగీకుని పోకడ అలంకారమును పోషించుట కొరకు వాస్తవములను అలంకరించు నట్లుండుటను ఆలోచించవలసి యున్నది. [17]కొన్ని వృత్తములలో అన్యుల మరియు ప్రాచీన క్రైస్తవుల నైతికతలు కన్యత్వమునకు లేక అతి తరచుగా లైంగిక

సంబంధము లేనివారికి, పురుషులకు స్త్రీలకు ఇద్దరికి బహుమతి అందిస్తుంది. అయినప్పటికి, అది వాస్తవమును భరించదు, సాధారణముగా "కన్యత్వము" స్త్రీకి మాత్రమే సూచించబడుతుంది. (Margaret A. Schatkin, "Virgins," in *Encyclopedia of Early Christianity,* ed. Everett Ferguson [New York: Garland Publishing, 1990], 930-32.) [18]Leon Morris ఈ వాక్యభాగమును గూర్చి భిన్న దృక్పథము కలిగియున్నడు అది గమనించతగినది: "చిన్న [సంకుచితము] అనునది సరియైన క్రియా విశేషణము: 'కాలము సంకుచితమైయున్నది.' చాలామంది దానిని రెండవ రాకడ సూచనగా చూస్తారు. ఇది సరైనది కావచ్చును, అతడు తరచుగా ప్రభువు రెండవ రాకడను సూచించనప్పటికి, దానికి సంబంధించి పౌలు ఎక్కడకూడ ఈ విధమైన ఆలోచనను ఇవ్వలేదు. అతని గత మరియు తరువాతి పత్రికలలో నిష్కళంకమైన ప్రవర్తన కలిగియుండునట్లు ప్రజలను ప్రేరేపించుటకు అతడు రెండవ రాకడను వాడినాడు (ఉదా 1 థెస్స. 5:1-11; ఫిలిప్పీ. 1:9-11). ఇక్కడ సూచించబడినట్లు ఇప్పటి ఇబ్బందిని గమనించుట, గైరుహాజరులో ఉన్నది. ఇక్కడ రెండవ రాకడను చూచువారు, ఏ ఇతరులనుండైనా చివరి తరములవారు వ్యత్యాసముగా ఎందుకు జీవిస్తారు అను ప్రశ్నను ఎప్పటికి ఎదుర్కొనలేరు. మనమందరము ఒకే తీర్పును ఎదుర్కొనవలసియున్నది . . . కొరింథులో వృద్ధిచెందుతున్న పరిస్థితుల గమనమును చూచుట మంచిది (the 'crisis' of verse 26) పరమోన్నత స్థితి దూరములో లేదన్నది రుజువౌతుంది; ఈ సంక్షోభకాలములో చాలా రకములైన ప్రవర్తనలు మార్చుచెందవలసియున్నది" (Leon Morris, *The First Epistle of Paul to the Corinthians,* rev. ed., The Tyndale New Testament Commentaries [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1985], 113-14). [19]Richard E. Oster, Jr., *1 Corinthians*, The College Press NIV Commentary (Joplin, Mo.: College Press Publishing Co., 1995), 180-81. [20]*Discourses* 3.22.71-72.

[21]వివిధ గ్రంథ వ్యత్యాసములద్వారా ప్రశ్నలు మిశ్రమము చేయబడినవి, అయితే వీటియొక్క చర్చ ఈ అధ్యయనమునకు అవతల ఉన్నది. [22]Bauer, 188. [23]Robert Louis Stevenson, "El Dorado," in *The Works of Robert Louis Stevenson*, vol. 6, *Memories and Portraits* (New York: Davos Press, 1906), 235-36.